నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం 15, జూన్ 2024




## భవిష్యత్తు పోరాటాల ను నిర్దేశించనున్న రాష్ట్ర మహాసభలు..

- వేజ్ బోర్డు తో సహా 12 తీర్మానాలు జరుగుతాయి
- టి యు డబ్ల్యు రాష్ట్ర మహాసభల ఏర్పాట్లు భేష్..
- పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర నాయకులు


2 లో..

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** పోరాటాల పురిటిగడ్డ ఖమ్మం నగరంలో ఈనెల 19- 20 తేదీల్లో జరగనున్న టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర మహాసభలు జర్నలిస్టుల సమస్యలపై భవిష్యత్తు పోరాటాలకు దిశా నిర్దేశం చేయనున్నాయని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నగునూరి శేఖర్, విరాహతలి పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర మహాసభల ఏర్పాట్లను పరిశీలించేందుకు మరి కొంతమంది రాష్ట్ర నాయకులతో కలిసి వారు ఖమ్మం వచ్చిన సందర్భంగా డిపిఆర్సి భవనంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఖమ్మం పోరాటాల గడ్డ అని ఏపీయూడబ్ల్యూజే ఉండగా రెండుసార్లు రాష్ట్ర మహాసభలు ఇక్కడే జరిగాయని, మళ్లీ ఇప్పుడు టి యు డబ్ల్యూ జే ఐ జే యు మూడవ రాష్ట్ర మహాసభలకు ఖమ్మం జిల్లా ఆతిథ్యమిస్తోందని వారు అన్నారు. దేశంలోనే జర్నలిస్టు సమస్యలపై పోరాడే అతిపెద్ద సంఘం ఐజేయుకు అనుబంధంగా ఉన్న టి యు డబ్ల్యూ మహాసభలు ఖమ్మంలో జరగడం ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాయని వారు అభిప్రాయపడ్డారు.

# సామాన్యులకు అందుబాటులో ధరణి పోర్టల్



రెవెన్యూ ప్రక్షాళనకు చర్యలు
గత ప్రభుత్వం తెచ్చిన ధరణితో లక్షలాది కుటుంబాలు ఛిన్నాభిన్నం
- రెవెన్యూ మంత్రి పొంగులేటి
మంత్రి పొంగులేటితో సమావేశమైన ధరణి కమిటీ
సిద్ధమవుతున్న ధరణి నివేదిక

2 లో..

## జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పలు అంశాలపై చర్చ



2 లో..

## మధిరలో భారీగా గుట్కా నిలువలు పట్టివేత



**మధిర,సూర్య మేజర్ న్యూస్:** మధిర మున్సిపాలిటీ పరిధిలోని పలు దుకాణాలలో శుక్రవారం టౌన్ ఎస్ఐ సంధ్య తన సిబ్బందితో కలిసి తనిఖీలను చేపట్టారు. ఈ తనిఖీల్లో మధిర ప్రముఖ వ్యాపారి షాపు, గోడౌన్లో సుమారుగా 2,50,000 నిషేధిత గుట్కాల పట్టుబడ్డాయి. ఈ పట్టుబడిన గుట్కాను స్వాధీనం చేసుకున్న మధిర టౌన్ ఎస్సై మధిర పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తును నిర్వహిస్తామని తెలియజేశారు. మధిరలో ఇంకా అనేక దుకాణాలలో నిషేధిత గుట్కా అమ్మకాలు కొనసాగుతున్నాయని ఈ విషయం ఎవరికైనా తెలిసినచో మధిర టౌన్ పోలీసులకు సమాచారం తెలియజేయ వలసిందిగా ఈ సందర్భంగా ఎస్ఐ కోరారు.

## స్కూల్ బస్సులపై కొరడా ఝుళిపించిన ఎం.వి.ఐ యోగీశ్వర్ సింగ్

- సాయిస్ఫూర్తి బస్ సీజ్
- నిబంధనలకు విరుద్ధంగా ,ఫిట్ నెస్ లేకుండా విద్యార్థులతో బస్సులు కనిపిస్తే యాజమాన్యాలపై కఠిన చర్యలు


2 లో..

## పెండింగ్ ధరణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

వీడియో కాన్ఫరెన్స్ లో సి.డి.ఎల్. ఏ కమిషనర్ నవీన్ మిట్టల్


3 లో..

# భవిష్యత్తు పోరాటాల ను నిర్దేశించనున్న రాష్ట్ర మహాసభలు..




ఈ మహాసభలో గ్రామీణ విలేకరులకు మినిమం హానరరీ తో పాటు వేజ్ బోర్డు అమలు, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ, అదే సందర్భంలో వివిధ పత్రికలు మీడియా యాజమాన్యాల తీరు తదితర అంశాలపై మహాసభలో చర్చించి 12 తీర్మానాలను ఆమోదించనున్నట్లు చెప్పారు. దశాబ్దాల సుదీర్ఘ జర్నలిస్టుల పోరాటాలు దేశస్థాయిలో ఐజేయు సాధించిన విజయాలు తదితర అంశాలపై రూపొందించిన సిడిని ఆవిష్కరించనున్నట్లు వారు తెలిపారు. ఖమ్మంలో మహాసభలు నిర్వహించే ప్రాంగణానికి జర్నలిస్టు ఉద్యమంలో సుదీర్ఘకాలం పోరాటం చేసిన రాష్ట్ర నాయకులు అమర్నాథ్ పేరు పెట్టినట్లు పేర్కొన్నారు.

**.... మహా సభలను ప్రారంభించనున్న మంత్రి పొంగులేటి..**

మహాసభలను రాష్ట్ర సమాచార పౌర సంబంధాల రెవెన్యూ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గ హాజరవుతారు అన్నారు. విశిష్ట అతిధి మీడియా అకాడమీ చైర్మన్ ఐజేయు జాతీయ అధ్యక్షులు కే శ్రీనివాసరెడ్డి, గౌరవ అతిథులుగా ప్రధాన కార్యదర్శి బల్విందర్ సింగ్ జమ్ము, ఐజ యు మాజీ అధ్యక్షులు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎస్ఎన్ సిన్ హ, ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, ప్రత్యేక అతిథులుగా రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి వద్దిరాజు రవిచంద్ర బండి పార్థసారథి రెడ్డి ఎంపీ రఘురామిరెడ్డి ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్రాజు మున్సిపల్ మేయర్ పి నీరజ మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు కొత్తగూడెం శాసనసభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కోణంనేని సాంబశివరావు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఉత్త రా అమెరికా తెలుగు సంఘం తానా మాజీ అధ్యక్షులు జయ శేఖర్ తాళ్లూరి హాజరవుతున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా ఐ జే యు , కార్యదర్శి వై .నరేందర్ రెడ్డి , ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు డి .సోమ సోమ సుందర్ ,ఎంఏ మాజీద్ కల్లూరి సత్యనారాయణ ఆలపాటి సురేష్ కుమార్ పాల్గొంటారని తెలిపారు.

**... ముగింపు సభకు ముఖ్యఅతిథిగా బట్టి విక్రమార్క..**

మహాసభల ముగింపు రోజు రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరు అవుతారని తెలిపారు అదేవిధంగా విశిష్ట అతిథిగా కె శ్రీనివాసరెడ్డి మీడియా అకాడమీ చైర్మన్ గౌరవ అతిథులు బల్విందర్ సింగ్ జమ్ము ఎస్ ఎన్ సిన్ హ, ఐజ యు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్ హాజరవుతారని తెలిపారు. ముగింపు సభలోనే రాష్ట్ర టి యు డబ్ల్యూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటారని వారు తెలిపారు. రాష్ట్ర మహాసభల ఏర్పాట్లపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. పాత్రికేయుల సమావేశంలో టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టెకోల రామనారాయణ, ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాసరావు, కనకం సైదులు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకటరావు, ఖదీర్ ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అమరవాది రవీంద్ర శేషు, నాయకులు నల్లజాల వెంకటరావు, మురారి, మాటేటి వేణుగోపాల్ , నగర అధ్యక్ష కార్యదర్శులు మైసపాపారావు చెరుకుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులపై కొరడా ఝళిపించిన ఎం.వి.ఐ యోగీశ్వర్ సింగ్

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిదిలోని గంగారంలో గల సాయిస్ఫూర్తి డి.ఏ.వి స్కూల్ బస్సును సత్తుపల్లి మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ యోగీశ్వర్ సింగ్ శుక్రవారం సీజ్ చేశారు. రాష్ట్ర రవాణా శాఖ ఆదేశాల మేరకు పట్టణంలోని పాత సెంటర్ లో వాహనాలను తనిఖీ చేస్తుండగా నిబంధనలకు విరుద్ధంగా ఫిట్ నెస్ లేకుండా రోడ్డెక్కిన గంగారం కు చెందిన సాయిస్ఫూర్తి డి.ఏ.వి స్కూల్ బస్సును సీజ్ చేసినారు. తెలంగాణ రాష్ట్రంలో 2024- 25 విద్యా సంవత్సరం సోమవారం నుంచి ప్రారంభం కావటం పాఠశాలలు తెరుచుకోవటంతో, ప్రైవేట్ విద్యాసంస్థలు వారికి సంబంధించిన స్కూల్ బస్సులను ప్రభుత్వ నిబంధన ప్రకారం మే 15 నుండి రవాణా శాఖ వారి నిబంధన ప్రకారం ఫిట్ నెస్ సర్టిఫికెట్లు పొంది ఉండాలి, కానీ ఇప్పటివరకు అట్టి నిబంధనలను పాటించకుండా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు స్కూల్ బస్సులను విద్యార్థుల రవాణాకు ఉపయోగిస్తున్నారు. స్కూల్ బస్సులకు ఫిట్ నెస్ లేని సమయంలో, అట్టి బస్సులకు ఏదైనా ప్రమాదం జరిగితే సంబంధిత వాహనముకు ఇన్సూరెన్స్ రాకపోవటమే కాకుండా భారీగా ప్రాణనష్టం జరుగుతుంది. అన్నీ తెలిసి పదిమందికి నిబంధన లు తెలియచేయాల్సిన ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు వారే ఈ విధంగా తప్పిదం చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఈ విధంగా నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.నిబంధనల ప్రకారం వారి విధులను నిర్వర్తించే అధికారులు తారాస పడితే వారిపై రాజకీయ నాయకులతో ఒత్తిళ్ళు చేయిస్తూ పనులను చక్కబెట్టుకుంటున్నారనే విమర్శలు లేకపోలేదు.సత్తుపల్లి రవాణా శాఖ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న స్కూల్ బస్సులను తక్షణమే తనిఖీ చేసి కేసులు నమోదు చేయాలని పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు కోరుచున్నారు.

ఇట్టి విషయమై సంబంధిత సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ని వివరణ కోరగా సత్తుపల్లి యూనిట్ ఆఫీస్ పరిధిలో ఉన్న స్కూల్ యాజమాన్యాలందరూ త్వరగా ఫిట్ నెస్ చేయించుకోవాలని, ఇప్పటి వరకు సగం పాఠశాలల బస్సులకు మాత్రమే ఫిట్ నెస్ సర్టిఫికెట్ పొందారని,మరికొంతమంది చేపించలేదని, రేపటినుండి అట్టి స్కూల్ బస్సులపై. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న స్కూల్ , కాలేజీ బస్సులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఫిట్ నెస్ లేకుండా విద్యార్ధులతో బస్సులు కనిపిస్తే యాజామన్యాలపై కఠిన చర్యలు తీసుకోవటమే కాకుండా కేసులు కూడా నమోదు చేస్తామన్నారు.

## సామాన్యులకు అందుబాటులో ధరణి పోర్టల్

**ఖమ్మం, సూర్య బ్యూరో మేజర్ న్యూస్..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు భూ సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఎన్నో కుటుంబాలు ఛిన్నాభిన్నం అయ్యాయని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత స్వయంగా తాను ఖమ్మం జిల్లాలో క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు ప్రతి గ్రామంలో రెండు వందల కుటుంబాలకు పైగా భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడానికి ధరణి పోర్టల్ ను పునర్ వ్యవస్థీకరించి భూ సంబంధిత వ్యవహారాలను అందుకు సంబంధించిన చట్టాలలో మార్పులు తేవాల్సిన అవసరం ఏర్పడిందని ఈ దిశగా ఇప్పటికే అవసరమైన చర్యలు చేపట్టామని వెల్లడించారు.శుక్రవారం నాడు డా.బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి ధరణి కమిటీ సభ్యులు ఎం. కోదండ రెడ్డి, ఎం.సునిల్ కుమార్, మధుసూదన్ లతో సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎంతో హడావిడిగా ఎలాంటి అధ్యయనం చేయకుండా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ కారణంగా ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, ఈ సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెవెన్యూ వ్యవస్థ (ధరణి) ప్రక్షాళన చేసేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నామని, ధరణి పోర్టల్ అమలు కారణంగా వచ్చిన సమస్యలను అధ్యయనం చేయడానికి అయిదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ చేసిన సిఫారసులపై ఈరోజు జరిగిన సమావేశంలో సుధీర్ఘంగా చర్చించామని, ఈ కమిటీ తుది నివేదిక ప్రభుత్వానికి సమర్పించేకంటే ముందు అన్నీ జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. ఈ కమిటీ రాష్ట్రంలో భూ సంబంధిత నిపుణులు, అధికారులతో చర్చించడంతో పాటు 18 రాష్ట్రాలలోని ఆర్ ఓ ఆర్ యాక్ట్ ను క్షుణ్ణంగా పరిశీలించింది. భూమి వివాదాల పరిష్కారం కోసం రెవెన్యూ ట్రిబ్యునల్ లను ఏర్పాటు చేయాలని, భూమికి సంబంధించిన ముఖ్యమైన చట్టాలను కలిపి ఒకే చట్టంగా రూపొందించాలని కమిటీ సూచించిందని మంత్రి వెల్లడించారు. లోపభూయిష్టమైన 2020 ఆర్ ఓఆర్ చట్టాన్ని తద్వారా రూపొందించిన ధరణి పోర్టల్ ను బలోపేతం చేయడంతో పాటు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా అందరికీ సులువుగా అర్థమయ్యే రీతిలో ధరణి పోర్టల్ లో మార్పులు-చేర్పులు చేపట్టబోతున్నామని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం పార్ట్-బి లో ఉంచిన భూ సమస్యలను పరిష్కరించడానికి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ఈ సమస్యల పరిష్కారానికి మరింత వేగంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

## జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పలు అంశాలపై చర్చ

ఖమ్మం (సూర్య బ్యూరో)జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అధ్యక్షతన జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరైనారు ఈ సంధర్భంగా వ్యవసాయం,విద్య రంగాలపై అజెండా నిర్వహించి సుధీర్ఘ చర్చ నిర్వహించడం జరిగింది,అధికారులకు వ్యవసాయ పనులు,విద్య రంగం స్కూల్స్ ప్రారంభం సమయం కాబట్టి రైతులకు,విద్యార్థులకు ఏటువంటి ఇబ్బంది కలుగకుండా అదికారులు అప్రమత్తంగా ఉండాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ సి .ఈ. ఓ వినోద్, డిప్యూటీ సి ఈ ఓ నాగలక్ష్మి, స్థానిక సంస్థల కలెక్టర్ సత్య ప్రసాద్, జడ్పీటి.సి లు,ఎం.పి.పి లు,జిల్లా స్థాయి వివిధ హెూదాల్లో ఉన్న వివిధ శాఖలు అదికారులు హాజరైనారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు దేశ అభివృద్ధికి పాటుపడాలి



**ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్.**

వైరా.సూర్యమేజర్ న్యూస్ః- వైరా మండలపరిదిలోని గుట్టబడిప్రభుత్వ పాఠశాలలో ఐదవ తరగతి చదివి గురుకుల పాఠశాలలో సీట్లు సాధించిన 41 మంది"విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళదుర్గాప్రసాద్. పాల్గొని విద్యార్థులను ఘనంగా సన్మానించారు ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు గురుకుల పాఠశాలలో ర్యాంకులు సాధించడంలో కృషి చేసినప్రధానోపాధ్యాయుడు “నాగ బత్తిన భాస్కర్”ను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఘనంగాసన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు గురుకుల ర్యాంకులు సాధించడం అభినందనీయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని ముందుకు తీసుకు వెళ్ళేందుకు ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తుందని అన్నారు విద్యార్థులు ఉన్నత విద్యను అందించేందుకు ఉపాధ్యాయుల కృషి చేయాలని కోరారు విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశ అభివృద్ధికి పాటుపడాలని కోరారు ప్రభుత్వ పాఠశాలలో గురుకుల విద్యాలయాలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత విద్యావంతులు కావాలని కోరారు ఈ సందర్భంగా విద్యార్థులకు మెడల్స్ మెమొంటోలను అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగబత్తిని భాస్కర్ ,శ్రీనివాస చారి గృహలక్ష్మి బూర్లె రవి కుమార్ కె, రాంబాబు, దొడ్డా వరప్రసాద్.మాధవరావు,జివి.నాగేశ్వరరావు ,సైదమ్మ యుటిఎఫ్ సుధాకర్ ,పీఆర్టీయూ నరసింహారావు.జీవి సూర్యప్రకాష్ రావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు,దాసరి దానియేలు, పమ్మీ అశోక్,వడ్డే నారాయణరావు.మల్లు రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఏదునూరి చంద్రయ్య కు నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

వైరా.సూర్యమేజర్ న్యూస్:వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు తండ్రి చంద్రయ్య “శుక్రవారము” తెల్లవారు జామున గుండెపోటు తో మరణించారు విషయం తెలిసి సీతారాములుని పరామర్శించి వారి తండ్రి భౌతికకాయానికి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వారితో పాటు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పాలేటి నరసింహరావు, దాసరి దానియేలు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, పొదిల హరినాథ్, బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, శీలం వెంకట రామిరెడ్డి, శీలం చంద్రశేఖర్ రెడ్డి, పణీతి శ్రీను, కన్నెగంటి నగేష్, మూడుముంతల గంగారాజు, పల్లపు కొండలు, బిడికే రత్నం, తడికమళ్ళ నాగేశ్వరరావు, కర్నాటి హనుమంతరావు, కన్నెగంటి హుస్సేన్, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతనిప్పు మాధవరావు, వంకుడొతుభీక్యా, ఏదునూరి శ్రీను, తోటకూర వీరబాబు, తేళ్ళూరి వీరయ్య, బొడ్డు కృష్ణ, నర్రపనేని బుజ్జి, తదితరులు నివాళులు అర్పించారు.

# పెండింగ్ ధరణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో సి.డి.ఎల్. ఏ కమిషనర్ నవీన్ మిట్టల్






ఖమ్మం, (సూర్య బ్యూరో): పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్, హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, లోక్ సభ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రాష్ట్రంలో 1.38 లక్షల పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మరోసారి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, తహసిల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టి పరిష్కరించాలని ఆయన తెలిపారు. మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, అధికంగా పెండింగ్ ఉన్న మండలాలకు అవసరమైన అదనపు సిబ్బందిని కేటాయించాలని ఆయన అన్నారు. ధరణి వెబ్ సైట్ సంబంధించి జిఎల్ఎం, టిఎం 33 దరఖాస్తులలో డిజిటల్ సంతకాల ప్రక్రియ మార్పులు చేస్తున్నామని, కొన్ని సమస్యలు తహసిల్దార్ స్థాయిలో, మరికొన్ని సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారి, మరికొన్ని సమస్యలు కలెక్టర్ స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే భూ సంబంధిత సమస్యలను సైతం కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని, వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని సిసిఎల్ఏ కమీషనర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని, దీని కోసం జిల్లాలో భూముల మార్కెట్ విలువ, ప్రస్తుత రిజిస్ట్రేషన్ విలువ వివరాలతో కూడిన నివేదికను అందించాలని, మార్కెట్ విలువ నమోదులో ఎక్కడా స్థానికంగా ఎటువంటి వివాదాలు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన అన్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సిసిఎల్ఏ అన్నారు. సీసీఎల్ఏ నుంచి జిల్లా కలెక్టర్లకు రిటర్న్ వచ్చిన దరఖాస్తులలో అధికంగా ఆర్.ఎస్.ఆర్ దరఖాస్తులు, సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు జత చేయని దరఖాస్తులు ఉంటాయని అన్నారు. ఆర్ఎస్ఆర్ దరఖాస్తులలో తప్పుడు ఎంట్రీ జరిగిందా ధ్రువీకరించి, తప్పుడు ఎంట్రీని తొలగించి, ఆర్ఎస్ఆర్ సవరణకు రిపోర్టుతో సహా దరఖాస్తులు పంపాలని కలెక్టర్లకు సీసీఎల్ ఏ కమీషనర్ సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో అదనపు కలెక్టర్, ఆర్డీవోలు, తహసిల్దార్ల స్థాయిలలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి వచ్చే పక్షం రోజుల్లో పరిష్కరిస్తామని అన్నారు. ప్రత్యేక డ్రైవ్ లో జిల్లాలో 3500 దరఖాస్తులు పరిష్కరించినట్లు, ఫిజికల్ గా 5 వేల దరఖాస్తులు పరిష్కరించినట్లు ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారులు నిమగ్నమైనందున పెండింగులో ఉన్నట్లు, ఇక వీటిపై దృష్టి కేంద్రీకరించి పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు.

అనంతరం ఆర్డీవోలు, తహశీల్దార్లతో కలెక్టర్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షించి, సూచనలు చేశారు. చిన్న చిన్న కారణాలతో దరఖాస్తులు తిరస్కరించవద్దని, ఎలా ఆమోదించాలి అనే భావనతో ముందుకు వెళ్లాలని అన్నారు. తహశీల్దార్ రోజుకు కనీసం 25 దరఖాస్తులు పరిష్కరించాలని, ఈ దిశగా కార్యాచరణ చేసి, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని కలెక్టర్ అన్నారు.

ఈ సందర్భంగా ధరణి మాడ్యూల్స్ పై తహశీల్దార్లకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లాలోని తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి



జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



ఖమ్మం, (సూర్య బ్యూరో): జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో చేపట్టిన రైల్వే, జాతీయ రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై అధికారులతో, కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాజెక్టులకు సంబంధించి, వాస్తవ అవసరం మేరకు భూసేకరణ చేపట్టాలన్నారు. మూడో రైల్వే లైన్ కు సంబంధించి, జిల్లాలో 59.17 హెక్టార్ల భూసేకరణ జరపాల్సివుండగా, 54.28 హెక్టార్లకు అవార్డ్ పాస్ చేసి, భూమిని స్వాధీనం చేసుకొని, రైల్వే లకు అప్పగించినట్లు తెలిపారు. మిగులు 4.11 హెక్టార్లకు గాను చర్యలు వేగవంతం చేసి, మూడో లైన్ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డోర్నకల్ జంక్షన్, భద్రాచలం రోడ్ జంక్షన్ ల మధ్య రైల్వే డబ్లింగ్ లెన్ ప్రాజెక్టుకు సంబంధించి సింగరేణి మండలం కమలాపురం, పోచారం, సింగరేణి, కారేపల్లి, కోమట్లగూడెం, రేలకాయలపల్లి గ్రామాల్లో 57.045 ఎకరాల భూసేకరణ కు గాను జెఎంఎస్ సర్వే ప్రక్రియ చేపట్టి, పిఎన్ పబ్లిష్ చేయాలన్నారు. రఘునాథపాలెం మండలం పాపటపల్లి, చింతకాని మండలం బస్వాపురం, నాగులవంచ, పాతర్లపాడు, ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలకు భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసి, రైల్వే లకు అప్పగించాలన్నారు. ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్యాకేజి-1 కొరకు జిల్లాలో 548.08 ఎకరాల భూసేకరణ కు గాను, 507.2925 ఎకరాలకు అవార్డ్ పాస్ కాగా, రూ. 144.84 కోట్లు భూమి కోల్పోయిన రైతుల ఖాతాలకు జమచేసినట్లు ఆయన అన్నారు. ఇంకనూ 40.1875 ఎకరాలకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇదే ప్రాజెక్ట్ ప్యాకేజి-2 క్రింద 424.19 ఎకరాల భూసేకరణ అవసరం కాగా, 407.0450 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, ఇప్పటివరకు రూ. 98.34 కోట్లు పరిహారం చెల్లించినట్లు, ఇంకనూ 17.1450 ఎకరాల భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఖమ్మం- దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్యాకేజి-3 క్రింద 383.3325 ఎకరాల భూసేకరణకు గాను 371.1200 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, రైతుల ఖాతాలలో రూ. 88.94 కోట్ల పరిహారం జమచేశామన్నారు. మిగులు 12.2125 ఎకరాల భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్ (పాలేరు లింక్ కెనాల్) క్రింద ఏన్కూరు, కామేపల్లి, సింగరేణి, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాల్లో 1717.34 ఎకరాల భూసేకరణ కుగాను, 1569.39 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, ఇప్పటి వరకు భూ పరిహారం క్రింద రూ. 93.39 కోట్లు, నిర్మాణాల పరిహారం క్రింద రూ. 7.30 కోట్లు విడుదల అయినట్లు ఆయన తెలిపారు. సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్ (సత్తుపల్లి ట్రంక్ కెనాల్) క్రింద 330.15 ఎకరాల భూసేకరణ కు గాను 325.30 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, రూ. 19.59 కోట్లు పరిహారం క్రింద ఇప్పటికి విడుదల చేసినట్లు ఆయన అన్నారు. ఏన్కూరు వద్ద 18 ఎల్ కెనాల్, బుగ్గవాగు ప్రాజెక్ట్ ల భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ కొరకు 190.16 ఎకరాల భూసేకరణ ప్రక్రియ క్షేత్ర స్థాయి తనిఖీలు చేసి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ ఇండస్ట్రీ, రోడ్ల విస్తరణ, ఆర్ యుబి, గోడౌన్ల నిర్మాణం, సింగరేణి కాలరీస్ కంపెనీ కి సంబంధించి జేవీఆర్ ఓసిపి, కిష్టారం ఓసిపి ప్రాజెక్టులకు కావాల్సిన భూసేకరణ పనుల్లో వేగం పెంచి, జాయింట్ సర్వే లు పూర్తిచేసి ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టుల పూర్తితో రవాణా, సాగునీటి వ్యవస్థ బలపడి, జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తోందని, అభివృద్ధి కి సహకరించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, మైనింగ్ ఏడి సాయినాథ్, జాతీయ రహదారుల, రోడ్లుభవనాల, ఇర్రిగేషన్, మునిసిపల్, రైల్వే శాఖల అధికారులు, జిల్లాలోని తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# టి యు డబ్ల్యూ జే- (ఐ. జే.యు) రాష్ట్ర మహాసభల లోగోను ఆవిష్కరించిన రాష్ట్ర నాయకులు





ఖమ్మం, (సూర్య బ్యూరో):ఈనెల 19 20 తేదీల్లో ఖమ్మం నగరంలో అట్టహాసంగా జరగనున్న టి యు డబ్ల్యూ జే ఐ జేయు రాష్ట్ర తృతీయ మహాసభల సందర్భంగా లోగోను ఆ సంఘం రాష్ట్ర నాయకులు శు క్రవారం ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నగునూరి శేఖర్, విరాహతలి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే .రామనారాయణ, , జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, నేషనల్ కమిటీ సభ్యులు అమరవాది రవీంద్ర శేషు, స్టేట్ కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకటరావు, ఎస్ డి ఖదీర్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాసరావు, కనకం సైదులు, జిల్లా నాయకులు నల్లజాల వెంకటరావు ,నగర అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు మొహిద్దిన్, జిల్లా నాయకులు నామ పురుషోత్తం ,శివానంద, జనార్ధన చారి, ఏలూరి వేణుగోపాల్, పసుపు లేటి సత్యనారాయణ,మేడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాసభ ఏర్పాట్లను పరిశీలించిన టీయూడబ్ల్యూజే నేతలు



ఖమ్మం, (సూర్య బ్యూరో):ఈ నెల 19, 20 తేదీలలో రెండు రోజుల పాటు ఖమ్మం పట్టణంలోని ఉషా హరి కన్వెన్షన్ లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే) తృతీయ మహాసభ ఏర్పాట్లను సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నగునూరి శేఖర్, కె.విరాహత్ అలీలు శుక్రవారం నాడు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సభా వేదికను, భోజన ఏర్పాట్లను, వసతి సౌకర్యాన్ని వారు పరిశీలించారు. మహాసభ ఏర్పాట్ల కోసం నియామకమైన ఆయా కమిటీలతో వారు సమావేశమై సమీక్షా జరిపారు. అనంతరం యూనియన్ స్టిక్కర్లను ఆవిష్కరించి, మీడియా సమావేశాన్ని నిర్వహించి మహాసభ నిర్వహణ గురించి వివరించారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణ, ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వర్ రావు, నాయకులు రవీంద్ర శేషు, వేణు గోపాల్ రావు, నర్వనేని వెంకట్రావ్, ఎన్.వెంకట్ రావు, పాపారావు, మురహరి, ఆవుల శ్రీనివాస్, సైదులు, ఖదీర్ తదితరులు హాజరయ్యారు.



# నేడు ఐఎంఏ హాలులో రిజర్వేషన్ల పై సదస్సు



ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్): రిజర్వేషన్ల చరిత్ర , నేపథ్యం అమలు నేడు రిజర్వేషన్లు ఎదుర్కొంటున్న సమస్యలు సవాళ్లు తది తర అంశాలపై ఖమ్మం నగరంలోని ఐఎంఏ హాలులో శనివారం 15వ తేదీన ఉదయం 10 గంటలకు సదస్సు ఏర్పాటు చేసినట్లు వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , గౌరవ అధ్యక్షురాలు షేక్.నాజిమ తెలిపారు . శుక్రవారం ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కార్యాలయంలో సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైన పేర్కొన్న అంశాలతో పాటు స్థానిక సంస్థలలో బీసీల సముచిత రిజర్వేషన్లు , ముస్లిం మైనార్టీల రిజర్వేషన్లు , మహిళా రిజర్వేషన్ల విషయంలో బలహీన వర్గాల రిజర్వేషన్ల పై చర్చలు ఉంటాయన్నారు . ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హైకోర్టు అడ్వకేట్ మహమ్మద్ సాదిక్ అలీ , సామాజిక న్యాయ జేఏసీ చైర్మన్ , ప్రొఫెసర్ వై.ప్రభంజన్ యాదవ్ , రాడియన్స్ అసిస్టెంట్ ఎడిటర్ ఆయేషా సుల్తానా , నంగారా భేరి వ్యవస్థాపక సభ్యులు జై సింగ్ రాథోడ్ ,నంగారా భేరి గౌరవ సలహాదారులు బిపి. మండల్ , చిట్యాల ఐలమ్మ ఆశయ సాధన సమితి అధ్యక్షురాలు చిట్యాల శ్వేత , సామాజిక ఉద్యమకారిణి మారోజు సృజన , బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ , సీనియర్ అడ్వకేట్ మాంద్ర మల్లయ్య , సామాజిక విశ్లేషకులు జనార్దన్ గౌడ్ , తెలంగాణ ఉద్యమకారులు మారోజు సోమన్న లు సదస్సులో పాల్గొంటున్నారని ప్రకటించారు . సదస్సుకు పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు . కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో వీర నారీ మణుల ఆశయ సాధన సమితి నాయకులు జయ , స్పందన , జ్యోతి , యాక లక్ష్మి , లలిత బాయి , నాగమణి , నీలా వేణి , జాన్ బీ , పార్వతీ తదితరులు పాల్గొన్నారు

# మిషన్ భగీరథ నీటి సరఫరాకు తాత్కాలికంగా బ్రేక్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

మిషన్ భగీరథ వాటర్ సప్లై ఈనెల 15, 16 తేదీల్లో తాత్కాలికంగా నిలిచిపోనుందని ఇల్లందు మిషన్ భగీరథ గ్రిడ్ విభాగం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధరావత్ బాలాజీ శుక్రవారం తెలిపారు.తోగ్గూడెం వాటర్ ప్లాంట్ లో మెయింట్ నెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నందున రెండు రోజులు పాటు నీటి సరఫరా నిలిచిపోనుందని తెలిపారు. మెయింటెనెన్స్ పనులు పూర్తి కాగానే తిరిగి ఈనెల 17 నుండి వాటర్ సరఫరా యధాతథంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ విషయాన్ని కామేపల్లి, ఇల్లందు, కారేపల్లి, గార్ల, బయ్యారం, టేకులపల్లి మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, పంచాయతీ స్పెషలాఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, లోకల్ పంప్ ఆపరేటర్లు గమనించి సహకరించాలని ఆయన కోరారు.



# అమ్మనాన్నల కలలను నిజం చేసేలా చదవండి

- కష్టంతో కాదు, ఇష్టంతో చదవండి
- మీ భవిష్యత్ కు పునాది చదువే
- ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్
- చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి





సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ అమ్మనాన్నల కలలను నిజం చేసేలా చదువుకోవాలని,కష్టంతో కాకుండా ఇష్టంతో చదివే చదువు మీ భవిష్యత్ కు పునాదవుతుందన్నారు సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్. ప్రో.జయశంకర్



బడిబాట కార్యక్రమంలో బాగంగా శుక్రవారం మండల పరిదిలోని రేగళ్లపాడు, నియోజకవర్గ పరిదిలోని వేంసూరు ,మర్లపాడు గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిదిలుగా రాగమయి,దయానంద్ లు పాల్గొన్నారు.ఈ సందర్బంగా రేగళ్ళపాడు గ్రామంలోని ప్రాదమిక పాఠశాలలోని సుమారు 10 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.అనంతరం విద్యార్దులకు పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందజేశారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కార్పోరేట్ కళాశాలలకి దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీర్చిదిద్దుతున్నారని,పేదవాళ్ళకు కార్పోరేట్ స్థాయి విద్యనందించేదుకు సి.ఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎందరో మహానుభావులు ఉన్నతస్థాయికి ఎదిగారన్నారు.ప్రతి ఒక్క విద్యార్ది ఇష్టంతో చదువుకోవటంతో పాటు,గురువులను,పెద్దలను,తల్లిదండ్రులను గౌరవించాలని,బంగారు భవిష్యత్ కు చదువే చక్కని మార్గమన్నారు.ఈ కార్యక్రమంలో చల్లగుళ్ళ నర్సింహారావు,పింగళి సామ్యేల్,గాదే చెన్నారావు, కమల్ పాషా,మానుకోట ప్రసాద్,వేంసూరు,మర్లపాడు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ఎం.ఈ.ఓ రాములు,మండల ప్రజా పరిషత్ అధికారి,ఉపాద్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# నూతన పాఠశాలను సందర్శించిన తుమ్మల



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

గొల్లగూడెం రోడ్డు నందు నూతనంగా ప్రారంభించిన విద్యా క్షేత్ర స్కూల్ ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం సందర్శించారు పాల్గొన్న నాయకులు సాధు రమేష్ రెడ్డి,నగర మేయర్ పూనకొల్లు నీరజ ,మిక్కిలినేని నరేందర్ కమర్తపు మురళి, రఘునాధపాలెం మండల జడ్పిటిసి ప్రియాంక వివి పాలెం సహకార పరపతి అధ్యక్షుడు రావూరి సైదుబాబు, పాలెపు వెంకటరమణ,అబ్దుల్ రషీద్, కమతం రామకృష్ణ, మేదరమట్ల స్వరూప రాణి,స్కూల్ యాజమాన్యం స్థానిక ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## మంత్రి కి ఆహ్వానం



సూర్య ప్రతినిధి ఖమ్మం హరే కృష్ణ ఇస్కాన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో 2024 జులై 10 వ తారీకు,బుధవారం రోజున అంగరంగ వైభవంగా శ్రీ జగన్నాథ్ రథయాత్ర మహమహోత్సవం నిర్వహించబడును.రథం మధ్యాహ్నం 12 గం లకు వర్తక సంఘం (కిన్నెరసాని థియేటర్ ) నుండి మొదలై వైరా రోడ్ మీదిగా రోటరీనగర్ రాజ రాజేశ్వరి దేవస్థానం ఫంక్షన్ హాల్ నందు 6 గం లకు ముగియనున్నది. సా 6 నుండి 8 గం వరకు – భజనలు, శ్రీ జగన్నాథ్ లీల కథ,మహారతీ %d%మహా ప్రసాద వితరణ ఏర్పాటు చేయబడినది.ఈ సందర్బంగా ఇస్కాన్ భక్త బృందం వారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ను ప్రారంభ ఉత్సవానికి ముఖ్య అతిధులుగా ఆహ్వానించడం జరిగింది.

## ఆలయ స్వర్ణోత్సవాల్లో పాల్గొన్న మంత్రి



సూర్య ప్రతినిధి ఖమ్మం ఖమ్మం వైరా రోడ్ లోని జలాంజనేయ స్వామి ఆలయ స్వర్ణోత్సవాలలో భాగంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్న ముఖ్య నాయకులు..

## శిలాఫలకం నిర్మాణం

ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :– గోకినేపల్లి టు జగన్నాధపురం వరకు 35 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రోడ్డుకి నిధులు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేయడం జరిగింది.అట్టి కార్యక్రమంలో శిలాఫలకం నిర్మాణం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, ఎక్స్ జెడ్పిటిసి పసుపులేటి దేవేంద్రం, కొమ్మినేని సుధాకర్ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణ, మండల సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ జెట్టి వినోద్, గోకినేపల్లి మాజీ సర్పంచ్ బాబు నాయక్ , కనపర్తి మోహన్ రావు, శిలాఫలకం పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ ప్రతిభా స్కాలర్ షిప్ కు విద్యార్థి ఎంపిక..

**-ఎంపికైన విద్యార్థిని అభినందించిన పాఠశాల సిబ్బంది..**






అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కాకిరాల చరణ్ జాతీయ ప్రతిభాన్వేషణ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి జాతీయ ప్రతిభా స్కాలర్ షిప్ కు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉండేటి ఆనంద్ కుమార్ శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎన్ఎంఎస్ స్కాలర్షిప్ కి ఎంపికైన విద్యార్థులకు 12 వేల రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాలు పాటు నగదు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా చరణ్ కు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ విద్యా సంవత్సరం చరణ్ ను ఆదర్శంగా తీసుకొని 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ఎక్కువమంది స్కాలర్షిప్ కి ఎంపిక కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. చరణ్ ని పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించి ప్రశంస షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్, మహదేవన్ , సునంద రెడ్డి, శాంత కుమారి, రాజ్యలక్ష్మి, సరిత, బాబురావు, వెంకటేశ్వరరావు, బాలు, కృష్ణారావు, సుజాత, నాన్ టీచింగ్ సిబ్బంది మీరా సాహెబ్, శ్రీనివాసరావు, సిఆర్పి శిరీష, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేసిన ఎంపీడీవో..





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–మండల పరిధిలోని తొట్టి పంపు పంచాయతీ గ్రామంలో నిర్వహిస్తున్న అంగన్వాడి సెంటర్ ను శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కావూరి మహాలక్ష్మి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె సెంటర్లోని స్టాక్ రికార్డులు, పంపిణీ వివరాలు, వంట పదార్థాలను తనిఖీ చేసి, పిల్లలకు అందుతున్న వసతులను పరిశీలించారు. పిల్లలతో కాసేపు ఆప్యాయంగా ముచ్చటించారు. సెంటర్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం సకాలం అందించాలని అంగన్వాడీ టీచర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఖాదర్ మీయా, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఉన్నారు.

# సామూహిక అక్షరాభ్యాసం లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ..



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) మండల పరిధిలోని చలమప్పగూడెం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో భాగంగా బాల బాలికలకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న చదువుల తల్లి సరస్వతి విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం ద్వారా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు సకాలంలో అందిస్తుందని అన్నారు ఈ క్రమంలోనే నియోజకవర్గంలో పాఠశాల అభివృద్ధి కోసం పాఠశాలలో మౌళిక వసతుల కోసం, పూర్తిస్థాయిలో కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ దిశలోనే పాఠశాలల్లో ఎటువంటి లోటుపాట్లు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులను కోరారు విద్యార్థినీ విద్యార్థులకు విద్యా బోధనలో ఎటువంటి అలసత్వం వహించిన ఉపేక్షించేది లేదని తెలిపారు 2024, 25 విద్యా సంవత్సరానికి గాను మండల వ్యాప్తంగా ఉత్తమ ఫలితాలను రాబట్టాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మండల అభివృద్ధి అధికారి బి రెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీపీ సోయం ప్రసాద్, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, మండల విద్యాశాఖ అధికారులు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



# జే కే లో సమస్యలు పరిష్కరించాలని గోచికొండ శ్రీదేవి జిఎం కి వినతి.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– పట్టణంలోని జెకె కాలని సింగరేణి కోటర్స్ లో కరెంటు పోతుందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మరింత కరెంటు పోతుందని కార్మికులు వాపోతున్నారని కాంగ్రెసును అప్రతిష్ట పాలు చేసేందుకు అవకాశం ఇవ్వద్దని సింగరేణి యాజమాన్యాన్ని ఆమె కోరారు. లేనిపక్షంలో ఈ విషయంపై సీఎం ముఖ్యమంత్రి కి తెలిసే విధంగా మహిళలందరూ హైదరాబాద్ వెళ్లి చేయాల్సి ప్రజా భవన్ ముందు ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. క్వార్టర్సులో మంచినీళ్లు సప్లై సరిగా లేదని తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి స్థానిక సింగరేణి జిఎం జాన్ ఆనంద్ కు కాలనీ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోచికొండ శ్రీదేవి మాట్లాడుతూ సింగరేణి కోటర్స్ లో ప్యాచ్ వర్క్ ఉందని, రిపేర్లు అవసరం ఉందని సంబంధిత కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే సంబంధిత సింగరేణి అధికారులు చూద్దాం చేద్దాం అంటూ కాలయాపన చేస్తున్నారని ఇన్ టైంలో రాకుండా చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆమె విమర్శించారు. కాలనీ చుట్టుపక్క లైన్లోనూ క్వార్టర్స్ లోను దోమలు స్వైర విహారం చేస్తున్నాయని, ఇంతవరకు దోమల మందును ఫాగింగ్ చేయలేదని,దోమల మందును చుట్టుపక్కల పిచికారి చేయడం లేదని ఆమె తెలిపారు. ఇక కోతుల బెడద ను భరించలేకపోతున్నామని, క్వార్టర్స్ నుండి మహిళలు బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారని, ఇటీవల ఒక మహిళపై ఒక అబ్బాయి పై కోతులు మీద పడి గీరడం వలన ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కోతులను పట్టుకొని సుదూర ప్రాంతంలో వదిలివేయాలని కార్మికులు కోరుతున్నారని గోచికొండ శ్రీదేవి సింగరేణి యాజమాన్యానికి తెలిపినారు. పై సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# మండల స్థాయి టాస్క్ ఫోర్స్ సమీక్ష సమావేశంలో ఎంపీడీవో

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి ఆధ్వర్యంలో ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు కే ప్రియాంక మండల స్థాయి టాస్క్ ఫోర్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా 1 నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ (అల్బెండజోల్) నులి పురుగుల నివారణ మాత్రలు మింగించాలని, మిగిలిన వారికి ఈనెల 27న వెయ్యాలని తెలిపారు. వర్షాకాలం సీజన్ దృశ్య మండలంలో పారిశుధ్య కార్యక్రమాలు, గ్రామాల్లో ప్రతినెల 7 నుండి 17 వరకు ఫీవర్ సర్వే నిర్వహించడం జరుగుతుందని, ఈ ఫీవర్ సర్వే కార్యక్రమంలో మండలంలోని పంచాయతీరాజ్ శాఖ, ఆరోగ్యశాఖ, శిశు –మహిళా సంక్షేమ శాఖ సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న విలేఖరికి నేస్తం ట్రస్ట్ ఆర్థిక సహాయం



ముర్గంపాడు ,సూర్య (మేజర్ న్యూస్)- అనారోగ్యంతో బాధపడుతున్న నమస్తే తెలంగాణ విలేఖర్ మందపాటి వెంకట్ రెడ్డికి మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం 8000 అర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ కొండారెడ్డి మాట్లాడుతూ నమస్తే తెలంగాణ దినపత్రిక విలేఖరిగా పని చేస్తూ గత 10 రోజుల క్రితం షుగర్ లెవెల్స్ పూర్తిగా పెరిగిపోయి తీవ్ర అనారోగ్యంతో హాస్పిటల్ కు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించుకోగా వైద్యులు గుండె యూరిక్ యాసిడ్ సమస్య ఉందని తెలుసుకొని ఈ సహాయాన్ని అందజేశామని తెలిపారు. వెంకట్ రెడ్డికి చిన్నతనంలో కుడి కాలుకు పొలియో రావడంతో తన కుటుంబం కు ఆసరాగా వుండాలని జర్నలిజం పై వున్నా మక్కువతో పత్రిక విలేఖరి గా పనిచేస్తూ కుటుంబంకు తన వంతు సహాయంగా ఉండేవారని ఆయన తెలిపారు. మండలం లోనే కాకుండా నియోజకవర్గ స్థాయిలో సీనియర్ రిపోర్టర్ గా మంచి వ్యక్తిగా పేరు,గుర్తింపు పొందినారు.సమాజంలో చెడును ప్రశ్నించి,మంచిని చూపించే వెంకటరెడ్డి అనారోగ్యం కారణంగా ఆర్దికంగా ఇబ్బంది పడుతున్నారని తెలిసి సహాయం చేయడం మా నేస్తం ట్రస్ట్ బాధ్యత గా భావించి తమ వంతుగా చిన్న ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింత అంకిరెడ్డి ,సభ్యులు సొసైటీ డైరెక్టర్ బత్తుల రామ కొండా రెడ్డి ,సంకా సురేష్, డి బాల నారాయణరెడ్డి,అవుల నాగార్జున పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి





**– జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు**

చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)-మండలా ప్రిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పెనగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం చే సీజనల్ వ్యాధులు, చర్మవ్యాధులు, డి వామింగ్ కార్యక్రమాలపై మండలంలోని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు మండల స్థాయి అధికారులతో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు అన్ని చర్యలు చేపట్టి ప్రజలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండే విధంగా చూడాల న్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు తీసుకోవలసిన ముందస్తు చర్యలు, జాగ్రత్తలు పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత అంశాలపై మెడికల్ విభాగం వారు ఒక కరపత్రాన్ని ముద్రించి గ్రామాలలో పంపిణీ చేస్తే ప్రజలందరికీ అవగాహన కలుగుతుందని సూచించారు. తద్వారా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అందరూ ముందస్తు జాగ్రత్తగా ఉంటారని తెలిపారు . అనంతరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బాధావత్ శాంతి మాట్లాడుతూ గ్రామ పంచాయితీ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ సిబ్బంది కూడా జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని చర్యలు చేపట్టాల న్నారు. చుంచుపల్లి మండల ప్రత్యేక అధికారిణి బి.సులోచన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మురికి కాలువలను శుభ్రపరుస్తూ, నివాస ప్రాంతాలకు చుట్టుప్రక్కల, రహదారుల వెంబడి ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తూ నీరు ఎక్కడ కూడా నిల్వ ఉండకుండా చూసి దోమల లార్వాలు అభివృద్ధి చెందకుండా చేసి ఆయిల్ బాల్స్ వదులుట, ఫాగ్గింగ్ చేయించుట , తిమోపాస్ పిచికారి చేస్తూ ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం పెనగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు జీ వాణి నేహా అబ్రీన్ ఇరువురు కూడా సీజనల్ వ్యాధుల వ్యాపించే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్మవ్యాధులు డిమామింగ్ మొదల కార్యక్రమాలపై సంక్షిప్తంగా వివరిస్తూ అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల ప్రత్యేక అధికారిని బి సులోచన, ఎంపీడీవో వీడివి అశోక్ కుమార్, ఎం పి ఓ గుంటి సత్యనారాయణ, పెనగడప పిహెచ్సి డాక్టర్లు జీ వాణి నేహా అబ్రిన్, ఏ పీఎం బి రామకృష్ణ, వెటర్నరీ డాక్టర్ ఆనంద్ రావు, అగ్రికల్చర్ ఏవో రాజేశ్వరి ,ఎ ఈ ఆర్ డబ్ల్యూ ఎస్ వసంత, ఏ పీ ఓ రఘుపతి, ఈ జీ ఎస్ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, ఐసీడీఎస్ సీడీపీవో తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం పార్టీ అధ్వర్యం లో ఘనంగా చే గువేరా జయంతి వేడుకలు.

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- పట్టణంలోని స్థానిక ఏలూరి భవన్ లో సిపిఎం పార్టీ నాయకులు శ్రేణులు శుక్రవారం చేగువేరా జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించి నివాళులర్పించారు.అనంతరం మన్యం మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సభలో అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ 14 జూన్ 1928 అర్జెంటీనా లో పుట్టిన చే గువేరా 1950 లో వైద్యవిద్య ను పూర్తి చేసిన చేగువేరా లాటిన్ అమెరికా దేశాల్లో సామ్రాజ్యవాద విధానాలకు,బానిసత్వాన్ని వ్యతిరేకిస్తూ క్యూబా చేరుకొని ఫెడరల్ కాస్ట్రో తో కలిసి హవానా లో విప్లవాన్ని జయప్రదం చేశారని తెలిపారు.. డాక్టర్ గా మనుషులకు వైద్యం చేయాల్సిన చేగువేరా ప్రపంచం లో సామ్రాజ్య విధానాలు నశింప జేయుటకు సమ సమాజ నిర్మాణానికి అవసరమైన చికిత్స చేసే కార్యచరణ తీసు కోవడం వల్ల బొలీవియా వెళ్లి గొరిల్లా చర్యలు చేపట్టారని,అక్కడి రాజు అమెరికా సహకారం తో సైన్యం అత్యంత పాశవికంగా చే గువేరా పై కాల్పులు జరిపారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో తాళ్లూరి కృష్ణ, ఆలేటి కిరణ్ కుమార్, ఎం డి జలాల్, ఎం వీరయ్య, లక్ష్మీ నారాయణ,తదితరులు పాల్గొన్నారు.



## సాంబశివరావు సంవత్సర కర్మలకు హాజరైన డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య

మణుగూరు ,సూర్య (మేజర్ న్యూస్ )- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలో డీవీ గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో కుడితి పూడి సాంబశివరావు సంవత్సరికం కర్మలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య హాజరయ్యారు. సాంబశివరావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఈ కార్యక్రమంలో బ్రమ్మయ్య తో పాటు పుచ్చకాయల శంకర్ ఉన్నారు .



## కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-దుకాణదారులు కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు షేక్ ఉమర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని బుచ్చన్న గూడెం గ్రామంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మండల కమిటీ సభ్యులు కారం వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్తీ విత్తనాలు పురుగు మందులు ఎక్కువయ్యాయని వాటి వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ప్రభుత్వం సొసైటీ, వ్యవసాయ కార్యాలయాల ద్వారా ఉచితంగా విత్తనాలను సప్లై చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, వెంటనే అమలు చేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత కూలి సంఘం మండల నాయకులు పెద్ద వెంకన్న, పొట్ట వెంకటేశ్వర్లు, కారం తిరుపతయ్య, ధర్మరాజు, విశ్వనాథం , తాటి కృష్ణ, రాజులు, తదితరులు పాల్గొన్నారు.

## పేట కాంప్లెక్స్‌లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)-అశ్వారావుపేట కాంప్లెక్సు పరిధిలోని పలు పాఠశాలల్లో బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు. నందమూరినగర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి కాంప్లెక్సు ప్రధనోపాధ్యాయురాలు పి హరిత పాల్గొన్నారు. అంగన్వాడీల నుండి 1వ తరగతిలో నూతనంగా చేరిన విద్యార్థులకు ఉచితంగా పలక, బలపాలను పంపిణీ చేసి వారికి అక్షరాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన బోధన జరుగుతుందని ఉన్నత విద్యావంతులు గా ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులలో మమేకమై ఆటపాటలతో బోధన చేసాతరని విద్యార్థికి తేలికగా అర్థమవుతుందని అన్నారు. ట్రిపుల్ ఐ.టి వంటి ఉన్నత విద్యాకోర్సులలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకే తొలి ప్రాధాన్యత కల్పిస్తారని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులను నిర్వహిస్తున్నామని అన్నారు. విద్యార్థులందరూ ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లికార్జునరావు, సిఆర్పి ప్రభాకరాచార్యులు, గ్రామస్తులు బలరాం తదితరులు పాల్గొన్నారు.



# అటవీ ప్రాంతంలోని ఎర్రబోడు లో ప్రత్యేక వైద్యశిబిరం



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–మండల పరిధిలోని బెండలపాడు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న ఎర్రబోడు గ్రామంలో మండల వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. శుక్రవారం వైద్య సిబ్బందితో కలిసి వెళ్ళి ఎర్రబోడులో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్న వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. కావాల్సిన మందులను పంపిణీ చేశారు గ్రామంలో కలియతిరిగి డ్రైడే కార్యక్రమం నిర్వహించి మురుగనీరు నిల్వ ఉండటం వల్ల జరిగే నష్టాలు గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని గ్రామస్తులు తమ ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా ఇంటి పరిసరాలలో మురుగునీరు పిచ్చి మొక్కలు లేకుండా



శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పద్మా, ఇమామ్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్ఎం సుజాత, ఆశాలు రాజేశ్వరి, అరుణ, తదితరులు పాల్గొన్నారు.



## రహదారులు ఆక్రమించి వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు : ఎస్సై

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–మండల కేంద్రమైన టేకులపల్లిలోని బోడు రోడ్ కూడలిలో రహదారిని ఆక్రమించి వ్యాపారాలు చేయడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీనితో శుక్రవారం టేకులపల్లి ఇంచార్జి ఎస్సై శ్రీకాంత్ రహదారులను ఆక్రమించి వ్యాపారం చేసే వ్యాపారులను హెచ్చరించారు. గ్రామపంచాయతీ సిబ్బంది, పోలీస్ సిబ్బందితో వచ్చి రహదారికి అడ్డంగా వ్యాపారాలు చేసే వారికి నోటీసులు ఇచ్చారు. ముక్యంగా బోడు రోడ్ సెంటర్ లో కూరగాయల దుకాణాలు ఒకరికి ఒకరు పోటీగా రోడ్డును ఆక్రమిస్తున్నారు. కూరగాయలు కొనేందుకు వచ్చే వినియోగదారుల వాహనాలు మరీ రోడ్డుపై పెట్టాల్సి వస్తుంది. అదే కాకుండా కోయగూడెం ఓసి నుంచి బొగ్గు రవాణా చేసే లారీల రద్దీ ఉండటంతో మరింత ఇబ్బంది ఏర్పడుతుంది. ద్విచక్ర వాహనదారులకు పోలీసుల ఫొటోలతో చలానాలు పడి ఆర్థికంగా ఇబ్బంది ఏర్పడుతుంది. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో కొందరు దుకాణదారులు తమ స్వార్థం కోసం తమ ముందు ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కూడా అద్దెకు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా వాహనదారులు కాకుండా, ప్రయాణీకులకు కూడా ఇబ్బంది ఏర్పడుతుంది. ఎస్సై రోడ్ ఆక్రమించిన వ్యాపారులందరికి గ్రామపంచాయతీ కార్యదర్శి కిరణ్ ద్వారా నోటీసులు ఇచ్చారు. ఇక మళ్ళీ అదే రీతిలో వ్యహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎస్సై వచ్చే ముందే కొందరు పోలీసులు వచ్చి ముందస్తుగా సూచించడంతో కూరగాయల వ్యాపారులు అప్రమత్తం అయ్యారు. ద్విచక్ర వాహన దారులు కూడా తమ వాహనాలను అడ్డదిడ్డంగా పెడితే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. ముక్యంగా రహదారీపై ఉన్న ప్లెక్షీ బోర్డులను కూడా తీసివేయాలని తెలిపారు. ఆటోలు కూడా అడ్డదిడ్డంగా పెట్టి ప్రయాణీకులకు ఇబ్బంది కలిగిస్తుండటంతో వారిని కూడా హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కిరణ్, గుమస్తా బిచ్చు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించిన ఎంఈఓ



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని పోకలగూడం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ, మండల నోడల్ అధికారి సత్యనారాయణ తో కలిసి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధనలను చేయడం జరుగుతుందన్నారు. ఒకటో తరగతి నుంచే ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అలాగే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం, ఉచితంగా అందజేయడంతో పాటు విద్యార్థులందరికీ సన్న బియ్యంతో మధ్యాహ్నం భోజనం పెట్టడం జరుగుతుందన్నారు. ప్రవేట్ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే కన్నా ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు వెంకటరమణ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి తులసమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు ప్రసాద్, లలిత, సి ఆర్ పి పరమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించిన ఎంపీపీ గుమ్మడి గాంధీ



పినపాక సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం పాండురంగపురం పాఠశాలలో అక్షరాభ్యాసం చేసిన ఎంపిపి గుమ్మడి గాంధీ,ఎంపిటిసి కాయం శేఖర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ పాల్గొని ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలందరినీ చిన్నతనం నుంచే తల్లిదండ్రులు కృషి చేయాలనితెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో అర్థమయ్యే రీతిలో పౌష్టికాహారం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బండారు క్రిష్ణయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయు ఈసాల సత్యనారాయణ, వీఓ అధ్యక్షురాలు బండ్ల రాములమ్మ, సిబ్బంది ఎండి చానబేగం, టి.రాంబాబు, బి మల్చూర్, బి.మణి ,అంగనవాడీ టీచర్ పాయం సావిత్రి,తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బాడీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ



అశ్వాపురం ,సూర్య (మేజర్ న్యూస్ )– అశ్వాపురం మండల కేంద్రంలో మరియు జగ్గారం గ్రామం గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అమ్మ ఆదర్శ పాఠశాల "బడి బాట" సామూహిక అక్షరాబ్యాస కార్యక్రమంలో ఎంపిపి ముత్తినేని సుజాత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల పిల్లలకు అక్షరాలు దిద్దించి పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్,దుస్తులను పంపిణీ చేశారు . అనంతరం ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని ఎంపిపి కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎంపీడీఓ వరప్రసాద్ ,స్పెషల్ ఆఫీసర్ పి వీరన్న ,హెచ్చ్ ఎం భాస్కర్, సూరి ,ఉపాధ్యాయులు తదితరులు, పాల్గొన్నారు .

## ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలు

**– ప్రభుత్వ కళాశాలలో మెరుగైన విద్య అందిస్తున్నాం.**
**– పినపాక జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శేషుబాబు**

పినపాక సూర్య (మేజర్ న్యూస్)–ప్రభుత్వ కళాశాలలో ప్రైవేట్ కళాశాలలకు దీటుగా మెరుగైన విద్యను అందిస్తున్నామని పినపాక జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శేషుబాబు తెలియజేశారు. శుక్రవారం పినపాక మండలం ఈ బయ్యారం గ్రామంలో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పినపాక జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల విషయమై మాట్లాడారు. పినపాక జూనియర్ కళాశాలలో తెలుగు మీడియం తో పాటు ఇంగ్లీష్ మీడియం సైతం అందుబాటులో ఉందని తెలిపారు. కళాశాలకు వచ్చే విద్యార్థులకు ఉచిత పుస్తకాలు అందిస్తున్నట్లుగా తెలిపారు. దూరం నుంచి వచ్చే అబ్బాయిలకు హాస్టల్ సౌకర్యం ఉందని, అమ్మాయిలకు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొందాలని విద్యార్థుల తల్లిదండ్రులకు అందించే సౌకర్యాలను, కళాశాలలో గల సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# వారం రోజుల్లో ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

**-వీడియో కాన్ఫరెన్స్ లో నవీన్ మిత్తల్ సమీక్ష**





కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య ( మేజర్ న్యూస్ )-ధరణి పెండింగ్ దరఖాస్తులపై శుక్రవారం ఉదయం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యపేట నల్గొండ జిల్లా కలెక్టర్లతో సీసీఎల్ నవీన్ మిత్తల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో ఎన్ని దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి? తాజా దరఖాస్తులు ఎన్ని వచ్చాయి? ధరణి సమస్యల సమగ్ర వివరాలను సీసీఎల్ నవీన్ మిత్తల్ కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ధరణి సమస్యల పరిష్కరించేందుకు చేపట్టాల్సిన మార్గాలపై ఆయన తగిన సూచనలు చేశారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నిటిని వారం రోజుల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా లికలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ జిల్లాలోలి 3851 ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, జిల్లా యంత్రాంగమంతా పార్లమెంట్ మరియు పట్టభద్రుల ఉప ఎన్నిక ల విధుల్లో నిమగ్నమై ఉన్నందువలన దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. పెండింగ్ దరఖాస్తుల్లో 80 శాతం విచారణలు పూర్తి అయినయని, మిగిలిన 20 శాతం రానున్న రెండు రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. వారం రోజుల్లోగా పూర్తిస్థాయిలో దరఖాస్తులను పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ నందు అనంతరం కలెక్టర్ ఆర్డీవోలు, తాసిల్దార్లతో ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ దరఖాస్తులన్నిటిని త్వరితగతిన విచారణ జరిపి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. రానున్న వారం రోజుల్లో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు మధు, దామోదర్ రావు, డిఆర్ఓ రవీందర్ నాథ్,అన్ని మండలాల తాసిల్దార్లు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వండి



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు 26 వేల వేతనం ఇవ్వాలని ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎస్.క. యాకుబ్ షావలి ఆయా సంస్థలను శుక్రవారం డిమాండ్ చేశారు. ఆ సంఘం టేకులపల్లి ఏరియా 4వమహాసభ టేకులపల్లి లో వాంకుడోత్ నరేష్ అధ్యక్షతన జరిగినట్లు తెలిపారు. మహాసభ ముందు జెండా ఆవిష్కరణను ఐఎఫ్టియు జిల్లా నాయకులు కామ్రేడ్ జరుపుల సుందర్ ఆవిష్కరించారన్నారు. అనంతరం జరిగిన మహాసభలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి, ఎస్.కె యాకుబ్ షావలి మాట్లాడారు. సింగరేణిలో కోట్ల రూపాయలు లాభాలు వస్తున్నాయని, ఈ లాభాలకు కారకులైన కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయటలేదన్నారు.కేఓ సి, 2003 బొగ్గు ఉత్పత్తి ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు బొగ్గు టిప్పర్ల ద్వారా, నవభారత్, కేటిపిఎస్, బిపిఎల్, ఇల్లందు, డంపింగ్ చేస్తున్న డ్రైవర్లకు కనీస వేతనాలు గాని,పిఎఫ్ గాని అమలు చేయడం లేదన్నారు. సీఎంపిఎఫ్ కోల్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్ లకు కన్వీనియన్స్ డ్రైవర్లకు అమలు చేస్తామని, సర్కులర్ జారీ చేసిన నేటి వరకు బొగ్గు టిప్పర్ డ్రైవర్లకు అమలు చేయలేదన్నారు. కన్వీనెంట్స్ డ్రైవర్లకు మాత్రం అమలు చేస్తుందన్నారు .బొగ్గు టిప్పర్ డ్రైవర్లకు కూడా కనీస వేతనాలు పిఎఫ్ తదితర చట్టబద్ధహక్కులు అమలు చేయాలని డిమాండ్



చేశారు. సింగరేణి, గ్రామపంచాయతీ, భగీరథ తదితర రంగాల కార్మికులలో పనిచేసే కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న .ఏనుటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు సీజ్ చేసిన వెహికల్స్ వేలంపాట



కొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్ )- జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన , అన్ క్లెయిమ్డ్ గా నిర్ధారించబడిన 323 వాహనాలను ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు ఈ నెల 27వ తారీఖున వేలంపాట నిర్వహించనున్నట్లు ఎంటిఓ ఓ.సుధాకర్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో సీజ్ చేసిన, వదిలేసినా వాహనాలను వాటి యజమానులు తిరిగి పొందకపోవడంతో ఇట్టి వాహనాలను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఉంచడమైనదని తెలిపారు.ఇందులో 306 ద్విచక్ర వాహనాలు, 17 ఆటో/కార్లు మొత్తం 323 వాహనాలు ఉన్నాయని, పోలీస్ శాఖకు సంబంధించి కాలం చెల్లిన టైర్లు, బ్యాటరీలు, స్పేర్ పార్ట్స్ నకు ఈనెల 27వ తారీఖున ఉదయం 10 గంటల నుండి వేలంపాట జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు వేలం వేయనున్నట్లు ఎంటిఓ తెలియజేసారు.వేలంపాటలో పాల్గొనడానికి ఆసక్తి కలవారు 8712682145 నెంబర్ కి ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

## అమ్మసేవా సదనంలో అన్నదానం

అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)-ఏపీ డిప్యూటీ సీఎం గా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అశ్వారావుపేట మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో అమ్మ సేవా సదనం ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం సభ్యులు ఆశ్రమంలో గల వృద్ధులకు భోజనాలు పెట్టారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉపాధ్యాయుల సూర్య ప్రకాష్ రావు, ఆశ్రమ నిర్వాహకురాలు పసుపులేటి అనసూయ, తాడేపల్లి రవి, చిన్నంశెట్టి సత్యనారాయణ, వాసా ఏసుబాబు, తోట దుర్గారావు, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ దేగల రామచంద్రరావు, కట్టా శ్రీను, కోట బాలు, దండా బత్తుల సుబ్బు, చిక్కం గోపాలకృష్ణ, కురిసెట్టి నాగబాబు నాయుడు, దండా బత్తుల నరేష్, తిరుమల శెట్టి అప్పారావు, మాసా బత్తుల శ్రీను, బండి సురేష్, కొల్లు రమేష్, మాస బత్తుల శరత్ బాబు, కెల్లా సురేష్, బండారు సాయి, సుభాష్, పసుపులేటి ఫణింద్ర, కొట్టే శ్రీనివాసరావు, నరాల శ్రీను, తరిగొప్పుల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఐఎఫ్టియు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయండి : బి. రామ్ సింగ్



ఇల్లందు,సూర్య ( మేజర్ న్యూస్ )-ఈనెల 23న ఇల్లందు పట్టణంలో జరుగు భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐఎఫ్టియు) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతూశుక్రవారం ఐ ఎఫ్ టు యు జిల్లా సహాయ కార్యదర్శి బి రామ్ సింగ్ గోడపత్రికలను ఆవిష్కరించారు. బి రాంసింగ్ మాట్లాడుతూ దేశంలో మరోసారి అధికారం లోకి వచ్చిన మోదీ ప్రభుత్వం గతంలో చేసిన కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేసేందుకు సిద్ధంగా ఉందని కార్పొరేటు, ప్రైవేటు సంస్థలకు ఎర్ర తివాచి పరుస్తూ దేశాన్ని కార్పొరేట్ల హస్తగతం చేసే విధంగా విధానాలను రూపొందించుకుంటుందని వీటన్నిటిని కార్మికులు ఐక్యశక్తితో తిప్పి కొట్టాలనిఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు. సంఘటిత హక్కుల పరిరక్షణకై, అసంఘటిత కార్మికుల హక్కులకై పోరాటాలను కార్మిక వర్గం మరింత తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉందని అందులో భాగంగానే జూన్ 23న ఇల్లందులో జరిగే జనరల్ కౌన్సిల్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిఎల్బీకేఎస్ జిల్లా నాయకు బి ఎన్ కాంతారావు, పిడిఎస్యు జిల్లా కోశాధికారి జె.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



కరకగూడెం సూర్యా (మేజర్ న్యూస్) -బడిబాట ప్రోగ్రాంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం కరకగూడెం మండలంలోని ఎంపీపీఎస్ పోలకొమ్మతోగు పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోడల్ ఆఫీసర్ మంజుల పాల్గొని పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు వసతులు కలిగి ఉన్నాయనిఅన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల పే సెంటర్ ప్రధానోపాధ్యాయుడు డి.జగన్, మాజీ సర్పంచ్ నరసింహారావు,ఉపాధ్యాయులు ఎన్ శ్రీలక్ష్మి, గంగరాజు, సి ఆర్.పి. స్వరూప, అంగన్వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పిల్లలకు స్కూల్ బ్యాగుల వితరణ

కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్)-భద్రాద్రికొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం పద్మాపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల వలస ఆదివాసి గ్రామం నీలాద్రిపేట అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ పిల్లలకి హైదరాబాద్ వారి సమిష్టి సహస్ర సహకారం తో ఆధార్ సంస్థ ఆధ్వర్యంలో ఆధార్ సంస్థ డైరెక్టర్ తోలెం రమేష్ స్కూల్ బ్యాగ్స్ పంపిణి చేశారు, ఆయన మాట్లాడుతూ పిల్లలను ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని ప్రీస్కూల్ కార్యక్రమాల ద్వారా పిల్లలో నైపుణ్యం పెరుగుతుందని పిల్లల తల్లీ దండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్, స్వర్ణలత, ప్రైమరీ స్కూల్ టీచర్ కుమారస్వామి, ఆధార్ సంస్థ సభ్యులు బట్ట బిక్షపతి, రాజబాబు, గ్రామ పెద్దలు సోడి. మాదారం, భీమయ్య గ్రామస్తులు మరియు తదితరులు. పాల్గొన్నారు.



# రానున్న వర్షాకాలంలో ముందస్తు చర్యలు తీసుకోవాలి.



**– రోడ్లపై మురుగునీరు నిలవకుండా చర్యలు తీసుకోండి స్పెషల్ ఆఫీసర్ రాంప్రసాద్**

పినపాక సూర్య (మేజర్ న్యూస్)–ప్రధాన రహదారి వెంబడి రోడ్లపై మురుగు నీరు నిల్వ లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని పినపాక మండల స్పెషల్ ఆఫీసర్ రాంప్రసాద్ పంచాయతీ అధికారులకు సూచించారు. శుక్రవారం పినపాక మండలంలో ఈ బయ్యారం, తోగూడెం , పినపాక గ్రామ పంచాయతీలలో ఆయన స్థానిక ఎంపీఓ వెంకటేశ్వరరావుతో కలిసి పర్యటించి డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. ఈ బయ్యారం ప్రధాన రహదారిపై వాటర్ ట్యాంక్ సమీపంలో డ్రైనేజీ నుంచి నీరు బయటకు పోకుండా నిల్వ ఉండడంతో వెంటనే డ్రైనేజీని శుభ్రం చేయించాలని స్థానిక పంచాయతీ సెక్రటరీని ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో డ్రైనేజీలో నీరు నిలిస్తే దోమలు పెరిగే అవకాశం ఉందని దీంతో విష జ్వరాలు వ్యాపిస్తాయని ప్రజల ఆరోగ్యం కూడా మన బాధ్యత అని గుర్తు చేశారు. ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో సైతం డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. తోగూడెం గ్రామపంచాయతీ లో పర్యటించి అక్కడ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, సెక్రటరీ జయపాల్ రెడ్డి, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# నిరసన తెలుపుతున్న వారికి మద్దతు ప్రకటించిన సిపిఎం కార్యదర్శి..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–మండల కేంద్రంలో రజక సంఘం మండల అధ్యక్షురాలు సాలికొల్ల శివకుమారి ఆధ్వర్యంలో జరుగుతున్న రెండో రోజు నిరసన కార్యక్రమానికి శుక్రవారం సిపిఎం మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రగుంట గ్రామంలో వడ్లకుంట హుస్సేన్ ఇంటికి దారి లేకుండా కొంతమంది చేశారని, ప్రభుత్వం సిసి రోడ్డు నిర్మిస్తుంటే అడ్డుకున్నారని మండల కేంద్రంలో రెండు రోజులుగా రజక సంఘం నాయకులు టెంట్ వేసుకొని నిరసన తెలుపుతున్నారని, వారి సమస్య పరిష్కారం అయ్యేవరకు సిపిఎం పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. హుస్సేన్ సమస్యను అధికారులు అతి త్వరగా పరిష్కరించాలని లేకుంటే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వీర రాఘవులు, సావిత్రి, నాగమణి, రాజ్యలక్ష్మి, శిరీష, మంగమ్మ, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో డ్రగిస్ట్ కెమిస్ట్రీ అసో సి యేషన్ ఆధ్వర్యంలో సర్వసభ్యసమావేశం

**–నూతనంగా కోశాధికారి, కార్యవర్గసభ్యుల ఎన్నిక**

**–ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆసంఘం జిల్లా అధ్యక్షులు ఉడుముల తిరుపతి రెడ్డి**

భద్రాచలం సూర్య(మేజర్ న్యూస్ ):–భద్రాచలం పట్టణంలో డ్రగ్గిస్ట్ ,కెమిస్ట్రీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సర్వసభ్యసమావేశం నిర్వహించారు..శు క్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశమునకు అసంఘం జిల్లా అధ్యక్షులు ఉడుముల తిరుపతి రెడ్డి ,జిల్లా కోఆర్డినేషన్ చైర్మన్ ఉమామహేశ్వరరావు, జిల్లా కోశాధికారి ఆరుట్ల లక్ష్మణాచారి , ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు..గతంలో డ్రగ్గిస కమిస్ట్రీ అసోసియేషన్ కమిటీ నియమించిన కోశాధికారి , కార్యవర్గ సభ్యులుకొందరు రాజీనామా చేయడం తోవారి రాజీనామాలు ఆమోదించి ఆస్థానంలో సభ్యుల ఆమోదం మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కోశాధికారిగా భద్రాచలం కె,ఈ హెచ్ ప్రసాద్ రాజు పావని మెడికల్ డిస్టిబూటర్ గౌరవ అధ్యక్షులుగా కె, మధుసూదన్ రావు, దుర్గా మెడికల్, ఉపాధ్యక్షులు ఎస్ ,శ్రీనివాసు రెడ్డి ,శ్రీ లక్ష్మీ మెడికల్, సారపాక. జాయింట్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్ ,కృష్ణవేణి మెడికల్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా :పి.నాగేశ్వరరావు,సాయిరాం మెడికల్, కార్యనిర్వాన సభ్యులు భద్రాచలం గోపి సరస్వతి మెడికల్,మోహన్ రావు,భద్రాద్రి మెడికల్స్,లక్ష్మీపురం.ఎన్నుకోవడం జరిగిందని , డ్రగిస్ట్ కెమిస్ట్రీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఉడుముల తిరుపతి రెడ్డి తెలిపారు.

## బడిబాటలో అక్షరాభ్యాసాలు



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–బడిబాటలో భాగంగా శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ కాలనీ పంచాయతీ ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగా పాఠశాలలో చేరిన ఒకటవ తరగతి విద్యార్థులకు ఈ అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. హెచ్చ్ ఎం , ఎం. జ్యోతిరాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో విద్యాశాఖ లక్ష్మీదేవిపల్లి మండలం నోడల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ కొల్లు పద్మ, మాజీ వార్డ్ మెంబర్ వట్టి కొండ సాంబశివరావు విభిన్న ప్రతిభావంతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుండపనేని సతీష్, శ్రీనగర్ కాలనీ పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య,టీచర్ శౌరి ఇన్నయ్య, భవిత(దివ్యాంగుల కేంద్రం) టీచర్స్ జానకి పేరెంట్ టీచర్స్ శ్వేత, కళ్యాణి,, పేరెంట్ టీచర్స్ శ్వేత, కళ్యాణి, ఏండీఎం వర్కర్స్ స్రవంతి, భాగ్యమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచాలి - కొత్వాల



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )– మున్సిపాలిటీ లో చాలీ చాలని జీతాలతో గత 25 సంవత్సరాలుగా ఔట్ సోర్సింగ్ కార్మికులుగా పని చేస్తున్న కార్మికుల వేతనాలను పెంచేలా ఉన్నతాధికారులకు సిఫారసు చేయాలనీ డి సి ఎం ఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో కమీషనర్ ఏ. స్వామికి కొత్వాల తో పాటు కార్మికులు, కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటురతున్న తరుణం లో కార్మికులకు చెల్లించే చాలీ చాలని జీతాలతో వారి కుటుంబాలు ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి, వేతనాలు పెంచేలా ఉన్నతాధికారులకు సిఫారసు చేయాలని కొత్వాల కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఏ. స్వామి, ఏ. ఈ. రాజేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ రావు, పాల్వంచ మాజీ జెడ్ పి టి సి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, ఔట్ సోర్సింగ్ కార్మికులు, బి . నరేష్, ఎస్.కె. అక్బర్, ఎస్. కె. జాని, పవన్, రామజోగి, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, మాలోత్ కోఠి నాయక్, పైడిపల్లి మహేష్, మస్నా శ్రీనివాస్, కళ్యాణ్‌లి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు సిఐ గా భాద్యతలు స్వీకరించిన బత్తుల సత్యనారాయణ

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బత్తుల సత్యనారాయణ బాధ్యతలను స్వీకరించారు. గతంలో టేకులపల్లి, కొత్తగూడెం నందు విధులు నిర్వహించిన సత్యనారాయణ నిజామాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. అక్కడనుండి మళ్లీ ఇల్లందుకు బదిలీపై రావడంతో పలు రాజకీయ పార్టీల నాయకులు, పాత్రికేయులు, స్వచ్ఛంద సేవా సంస్థల నాయకులు కలిసి నూతన సిఐ కి శుభాకాంక్షలు తెలిపారు.



## ఇల్లెందులో అరుదైన మే పుష్పం



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–జే బి ఎస్ స్కూల్ రోడ్ లో ఉన్న స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వత్స వెంకటేశ్వర్ రావు నివాసం లో మే పుష్పం పూసింది. ఏడాది కాలం లో కేవలం మే నెల చివరి వారంలో ఈ పుష్పం పూస్తుంది.పూల మొక్కల ప్రేమికులైన వేంకటేశ్వర రావు దంపతులు ఎన్నో ఏళ్ల నుండి తమ పెరట్లో వివిధ రకాల మొక్కలను పెంచుతుంటారు.

## ఇంటింటికీ నల్లా కనెక్షన్ వివరాలకై గ్రామపంచాయతీలో పర్యటించిన ఎంపీఓ.

పినపాక, సూర్య (మేజర్ న్యూస్)–మిషన్ భగీరథ పథకానికి సంబంధించి ఇంటింటికీ నల్లా కనెక్షన్ సర్వేను మిషన్ భగీరథ మొబైల్ యాప్‌లో త్వరగా పూర్తి చేయాలని మండల పంచాయతీ అధికారి కంటిపూడి వెంకటేశ్వరరావు కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో విస్తృతంగా పర్యటించి మిషన్ భగీరథ పథకానికి సంబంధించి ఇంటింటికి నల్ల కనెక్షన్ వివరాలు తెలుసుకున్నారు. మండలంలో ఉన్న గ్రామ పంచాయతీలలో ఎన్ని ఇళ్లకు కుళాయి కనెక్షన్‌లు ఉన్నాయి? ఇంకా ఎన్ని కనెక్షన్‌లు ఇవ్వాల్సి ఉందని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగా ఇళ్లు కట్టుకునే వాళ్లకు ఇవ్వాల్సిన కనెక్షన్‌లు ఎన్ని ఉన్నాయనే వివరాలతో కూడిన పూర్తి సమాచారంపై గ్రామపంచాయతీ వ్యాప్తంగా సర్వే చేపట్టాలని సూచించారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు సమన్వయం చేసుకొని సర్వేను పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ ఏఈ కూడా సర్వేలో అందుబాటులో ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా అమరారం పంచాయతీలోని కొత్తూరు కాలనీలో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ సర్వే ను పరిశీలించారు. మండల వ్యాప్తంగా విస్తృతంగా జరుగుతున్న ఈ సర్వేలో ఎంపిఓ కంటిపూడి వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయ కృష్ణ,పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.



# పెట్టుబడిదారీ విధానం తాత్కాలికమే -భవిష్యత్తు కమ్యూనిజనిదే...







**సిపిఎం సీనియర్ నేత కాసాని ఐలయ్య**

కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ ) – ఎట్టుబడిదారీ విధానం విజయాలు తాత్కాలికమని అవి ఎల్లకాలం ప్రజల అభివృద్ధికి ఉపయోగపడదని అంతిమంగా భవిష్యత్తు కమ్యూనిజానిదేనని సిపిఎం సీనియర్ నేత కొత్తగూడెం నియోజకవర్గ కన్వీనర్ కాసాని ఐలయ్య అన్నారు. స్థానిక మంచి కంటి భవన్లో కొత్తగూడెం టౌన్ కమిటీ నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభిస్తూ ఆయన మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీల బలం ఎన్నికల్లో వచ్చిన ఓట్లు సీట్లు ఆధారంగా ఉండదని కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే పోరాటాలు అందులో పాల్గొనే ప్రజలు, ప్రజా సమస్యలపై సాధించిన విజయాలు కొలబద్దగా కమ్యూనిస్టు పార్టీ బలం ఉంటుందని ఆయన అన్నారు. ఎన్నికలు ఎన్నికల్లో వచ్చే సీట్లు కమ్యూనిస్టులకు పోరాట సాధనాలు మాత్రమేనని అవే సర్వస్వంగా కమ్యూనిస్టులు పనిచేయరని అంతిమంగా దోపిడీ వ్యవస్థను నాశనం చేసి కష్టజీవుల రాజ్యం తీసుకురావడమే కమ్యూనిస్టుల లక్ష్యమని ఆ లక్ష్యం కోసం అనేక త్యాగాలు చేయాల్సిన అవసరం ఉందని ప్రజల తరపున పోరాడటానికి త్యాగాలు చేయడానికి కమ్యూనిస్టు కార్యకర్తలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బూర్జువా రాజకీయ పార్టీలకు అధికారం పదవుల మీద ఉన్న ధ్యాస ప్రజల మీద ఉండదని ఏ విధంగానైనా ఎన్నికల్లో గెలవాలని ఆలోచన తప్ప ప్రజలు ప్రజా సమస్యలు వారికి పట్టవని ఆయన అన్నారు. తాత్కాలికంగా బూర్జువ రాజకీయాలు విజయం సాధించిన అంతిమంగా ప్రజల తరఫున ప్రజా సమస్యలపై నికరంగా పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని ఆయన గుర్తు చేశారు తాత్కాలిక అపజయాలు ఎదురైనప్పటికీ అంతిమ విజయం కమ్యూనిస్టులు దేనిని అదే విశ్వాసంతో కార్యకర్తలు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

అనంతరం మతం మతోన్మాదం సిపిఎం వైఖరి అనే అంశంపై బండారు రమేష్ క్లాస్ బోధించారు ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ టౌన్ కమిటీ సభ్యులు డి వీరన్న సందకూరి లక్ష్మి నందిపాటి రమేష్ కే సమ్మయ్య రాజారావు వై వెంకటేశ్వరరావు రజిత విజయలక్ష్మి సువర్ణ మీనా రమా నాగదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## రోగమన ఆధునిక భారతం మార్క్సిజంతోనే సాధ్యం.

**–సామాజిక రుగ్మతలు పారద్రోలే బాధ్యత కమ్యూనిస్టులదే.**
**–సమ సమాజ స్థాపనే లక్ష్యంగా ముందుకు సాగుదాం**
**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.**
**–అరుణ పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించిన కూనంనేని.**



పాల్వంచ .సూర్య (మేజర్ న్యూస్ )– శుక్రవారం పాల్వంచలో సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజకీయ శిక్షణా తరగుతులు ఘనంగా ప్రారంభమయ్యాయి .సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోగమన ఆధునిక భారతం మార్క్సిజంతోనే సాధ్యం అని అన్నారు .సమ సమాజ స్థాపనే లక్ష్యంగా ముందుకు సాగుదామన్నారు .ఈ శిక్షణా తరగతుల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాష, రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, రాష్ట్రసమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, నరాటిప్రసాద్, మున్నా లక్ష్మీ కుమారి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి బ్రహ్మం, సరెడ్డి పుల్లారెడ్డి, ఎస్ఓ సలీం, చంద్రగిరి శ్రీనివాసరావు, కమటం వెంకటేశ్వరరావు, చలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, చంద్ర నరేంద్రకుమార్, దేవరకొండ శంకర్, మండల పట్టణ కార్యదర్శులు జిల్లా సమితి సభ్యులు ప్రజాసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా సద్వినియోగపరచుకోండి.

**–ఉపాధి కల్పన అధికారిని వేల్పుల విజేత**

కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )– జిల్లా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్ల ప్రజలకు అపోలో ఫార్మసీ సాయి అంజన్న మోటార్స్ ప్రైవేటు లిమిటెడ్ లో ఖాళీగా ఉన్న పోస్టులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధి కల్పన శాఖ వారి ఆధ్వర్యంలో జూన్ 15 శనివారం ఉదయం 10:30 నుండి జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం కొత్త కలెక్టరేట్ లో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని జిల్లా ఉపాధి కల్పనాధికారి వేల్పుల విజేత పత్రిక ప్రకటన ద్వారా పేర్కొన్నారు . దీనికి సంబంధించిన వివరాలను ఆమె వివరించారు.అపోలో ఫార్మసీలో 100 పోస్టులు ఖాళీలకు అర్హులు 18-35 సంవత్సరాల వయసు డి ఫార్మసీ బి ఫార్మసీ ఎం ఫార్మసీ అర్హత కలిగిన వారికి 16300-25000 వేల జీతము, అంజన మోటార్స్ మార్కెటింగ్ లిమిటెడ్ లో మూడు పోస్టులు ఖాళీ వాటికి విద్యార్హతలు డిగ్రీ చదివిన వారికి అవకాశం 10,000,15000, మెకానిక్ లో ఆరు పోస్టులు ఖాళీలకు వేతనం 10000-12000, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ విద్య 10వ తరగతి అర్హత కలిగిన వారికి 10000-12000 వేతనం ఉద్యోగ అవకాశాలు హైదరాబాద్ కొత్తగూడెం భద్రాచలం మణుగూరు తదితర ప్రాంతాలలో కలవు. ఎస్సీ ఎస్టీ వారికి 5 సం. ల వయసు సడలింపు ఉంటుంది.కావున ఈ సదావకాశాన్ని జిల్లా లోని నిరుద్యోగులందరూ సద్వినియోగం చేసుకొనవలసినది గా జిల్లా ఉపాధి కల్పనాధికారిణి శ్రీమతి వేల్పుల విజేత తెలియచేసినారు. కావున నిరుద్యోగ అభ్యర్థులు ఉదయం 10.00 నుండే తమ పేరు ని నమోదు చేసుకొనవలసినదిగా కోరుతున్నాము అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధి కల్పన అధికారి వేల్పుల విజేత తెలిపారు

## మతోన్మాదపు విష భావజాలం నుండి దేశాన్ని కాపాడుకోవాలిప్రొ.ఖాసీం

**– ఘనంగా ప్రారంభమైన సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజకీయశిక్షణా తరగుతుల.**




పాల్వంచ .సూర్య (మేజర్ న్యూస్ )– విషభావాజాలాన్ని సమాజంలో చొప్పిస్తున్నారని, దానిని దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రొఫెసర్ ఖాసీం అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో పాల్వంచలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులకు ఆయన మొదటి రోజు వక్తగా హాజరై కులం– మతం– వర్గపోరాటం అనే అంశంపై బోధించారు. ఈ శిక్షణా తరగతుల్లో లిసిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాష, రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, రాష్ట్రసమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, నరాటిప్రసాద్, మున్నా లక్ష్మీ కుమారి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి బ్రహ్మం, సరెడ్డి పుల్లారెడ్డి, ఎస్ఓ సలీం, చంద్రగిరి శ్రీనివాసరావు, కమటం వెంకటేశ్వరరావు, చలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, చంద్ర నరేంద్రకుమార్, దేవరకొండ శంకర్, మండల పట్టణ కార్యదర్శులు జిల్లా సమితి సభ్యులు ప్రజాసంఘాల బాధ్యులు హాజరయ్యారు.

## ఎమ్మెల్యే కూనంనేని కు శుభాకాంక్షలు తెలిపిన నయీమ్ ఖురేషి

కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ ) కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషిక్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ ఘర్ సెక్రటరీ మహమ్మద్ షరీఫ్, జావీడ్ సత్తెహ్, ఏ ఎస్ జె మాజీ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, సీనియర్ అడ్వకేట్ ఎం ఏ రజాక్, యకూబ్, బాబుజసని, పాషా భాయ్, ఫరీద్ మహమ్మద్ సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదు బహుమతీ అందజేసిన బండారి



కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )–కూలీలైన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణులైన ప్రథమ, ద్వితీయ, తృతీయ, విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహంగా కౌన్సిలర్ బండారి రుక్మెంధర్ శుక్రవారం నగదు బహుమతి ని అందచేశారు. . కూలీ లైన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ శ్రీహరి వారి సతీమణి విజయ "సేవ్ అవర్ సాయిల్"అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణ కొరకు విద్యార్థిని విద్యార్థులందరికీ గ్రీన్ టీ షర్ట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి మాట్లాడుతూ శ్రీహరి వారి సతీమణి విజయ ప్రతి సంవత్సరం విద్యార్థులకు 10వ తరగతి లో ప్రథమ, ద్వితీయ, తృతీయ, విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహంగా నగదు బహుమతులు అందజేయడం చాలా ఆనందకరమైన విషయం అని కొనియాడారు .విద్యార్థినీ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ కొరకు చేస్తున్న కృషి అభినందియమని అన్నారు.ప్రధానంగా పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు . పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయ బృందానికి కూడా శ్రీహరి చిరు కానుక అందజేశారు.శ్రీహరి మహిళా సాధికారత కోసం ఉమెన్ ఎంపవర్మెంటు ద్వారా మహిళలు శిక్షణ ఇచ్చి వారితో బ్యాగులను కుట్టించి వారికి ఉపాధి కల్పిస్తున్నారన్నారు .ఈ కార్యక్రమం రోటరీ క్లబ్ ఆఫ్ సైనికపురి సికింద్రాబాద్ ద్వారా శిక్షన ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు .ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ శ్రీహరి, సిరిమల్లె సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు లాల్ సింగ్ మరియు మాజీ ప్రధాన ఉపాధ్యాయులు జి వి ప్రసాద్ మరియు ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బడిబాటలో అక్షరాభ్యాసం చేయించిన కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి

కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )–కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెం పరిధిలోని గవర్నమెంట్ స్కూల్ లో 1వ తరగతి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భం గా రాజకుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్క చిన్నారి కూడా స్కూల్ విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని , గురువుల పట్ల పెద్దల పట్ల గౌరవంతో మెలగాలని చదువు అనేది ఎంతో గౌరవాన్న బాధ్యతని నేర్పిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ కళ్యాణి, స్కూల్ ప్రిన్సిపల్ జరీనా, స్కూల్ టీచర్స్ పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఈద్గా , కబరస్తాన్లను శుభ్రం చేయించాలని ఛైర్పర్సన్ కు వినతి

కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )– రామవరం ముస్లిం పెద్ద మనుషులు శుక్రవారం కొత్తగూడెం మున్సిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ను మర్యాదపూర్వకంగా కలిశారు .17వ తేదీన బక్రీద్ పండగ ఉన్నందున పట్టణ పరిధిలో ఉన్న ఈద్గా , కబరస్తాన్. శుభ్రం చేయించాలని వారు వినతిపత్రాన్ని మీరు మున్సిపల్ ఛైర్ పర్సన్ అయిన తర్వాత. మా యొక్క రామవరం ఈద్గాని ప్రతి సంవత్సరం శుభ్రం చేపిస్తున్నారు అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఈద్గాను శుభ్రపరుచుటకు మరియు వాటర్ బోరు వేపించ గలరని కోరటం జరిగింది. వెంటనే స్పందించిన కొత్తగూడెం మున్సిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి గారు సమస్యని అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి దాన్ని అతి తొందరగా పరిష్కారం చేస్తాను అని చెప్పినారు. వారికి రామవరం ముస్లిం తరపునుండి ధన్యవాదాలు తెలుపుతూ ఉన్నాము. ఈ యొక్క కార్యక్రమంలో రామవరం ముస్లిం పెద్దలు. ఎస్.కె షమ్మీ. ఎండి మైనుద్దీన్ ఎండీ ఖాజా బక్ష్, ఎస్ కే బాబు జానీ, ఎస్కే రహీం, ఎస్.కె షబ్బీర్ తదితర ముస్లింలు పాల్గొన్నారు.



# మంచినీటి సరఫరాలో పాపటపల్లి భేష్

## -జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్



ఖమ్మం :సూర్య మేజర్ న్యూస్ .. వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి రాకుండా మంచినీటి సరఫరా పాపటపల్లి గ్రామంలో సమర్థవంతంగా నిర్వహించి నందుకు జిల్లా పంచాయతీ అధి కారి హరికిషన్ హర్షం వ్యక్తం చేశారు . మిషన్ భగీరథ యాప్ సర్వే పరిశీలనకు వచ్చిన ఆయన గ్రామం అంతా పరిశీలించి రికార్డుల నిర్వహణ మరియు మంచినీటి సరఫరా వివరాలు కార్యదర్శి ద్వారా తెలుసుకున్నారు . అలాగే మంచినీటి సరఫరా గురించి ప్రజలను అడిగి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న హ్యాండ్ బోర్లను తనే స్వయంగా పరిశీలించి శానిటేషన్ పనులు వద్దకు తానే స్వయంగా వెళ్లి పరిశీలించి పంచాయతీ కార్యదర్శిని మరియు స్పెషల్ ఆఫీసర్ ను , పంచాయతీ సిబ్బందిని అభినందించారు .

# విజయవంతంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



ఖమ్మం రూరల్,జూన్ 14, ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెంపుల మండల పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు పద్మ ఆద్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిపిసి చైర్మన్ పప్పుల విజయ మాట్లాడుతూ..విద్యార్థులకు చిన్నప్పటి నుండే చదువు పట్ల ఆసక్తి పెంపొందించాలని,ప్రభుత్వ పాఠశాలలో పూర్తి స్థాయిలో ఆంగ్ల మాధ్యమంలో విద్యను అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు అంజలి, శ్రీలత,షాహిన్,సహయకారులు చిర్ర.రాజ్యం, రాధమ్మ మరియు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ముఫ్తీ ఇంట వలీమాకు హాజరైన ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం: సూర్య మేజర్ న్యూస్ .. ముస్లిం మత పెద్ద ముఫ్తీ మహమ్మద్ జలాలుద్దీన్ ఖాన్మీ కుమారుడి వివాహం సందర్భంగా నగరంలోని ఈఆర్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన వలీమా వేడుకకు ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని వరుడు మహమ్మద్ జమాలుద్దీన్ ఉసామాను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రావు, షేక్ మియా భాయ్, జహీర్ అలీ, ఇలియాజ్, నజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి...

## -కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కాంగ్రెస్ యువనేత కరాటే వేణు పిలుపు



కొణిజర్ల సూర్య మేజర్ న్యూస్ .. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక ప్రణాళిక విద్యుత్తు శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కాంగ్రెస్ పార్టీ యువ నేత కరాటే వేణు శుక్రవారం పిలుపునిచ్చారు.బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అభివృద్ధికి బాటలు వేస్తున్న ప్రియతమ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు సందర్భంగా శనివారం ప్రభుత్వ ఆసుపత్రులు ప్రైవేట్ ఆసుపత్రులు పలు స్వచ్ఛంద సంస్థల వృద్ధులు వివిధ రకాల వికలాంగులు అందులో నివసిస్తున్నటువంటి ప్రాం తాల్లో పార్టీ శ్రేణులు అభిమానులు సానుభూతిపరులు ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున వారు జన్మదిన వేడుకలు సందర్భంగా పాల్గొని కేక్ కట్ చేసి పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా వేణు విజ్ఞాపన చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నిరంతరము రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్రంలో ఉన్నటువంటి సంక్షేమ అభివృద్ధి పథకాలను ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ పథకాలను సంపూర్ణంగా అమలు చేసే దిశగా తమకు ఉన్నటువంటి నైపుణ్యతను ఉపయోగిస్తూ నిరంతరము సమీక్షలు నిర్వహిస్తూ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న మల్లు భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా ప్రతి ఒక్కరు కూడా వేడుకలు నిర్వహించి ఆనందాన్ని పంచుకోవాలని వేణు పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

# అంతర్జాల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి

## -బాలల సంక్షేమ కమిటీ సభ్యులు శ్రీ లింగయ్య





ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): రోజు రోజుకి ఆన్లైన్ లో మోసాలు ఎక్కువ అవుతున్న సమయంలో బాలలు మహిళలు మొబైల్ ఫోన్ ఇంటర్నెట్ తదితర లను వినియోగించేటప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని బాలల సంక్షేమ కమిటీ సభ్యులు లింగయ్య సూచించారు.స్కోప్ ఆర్డి ఆధ్వర్యంలో చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో స్థానిక దైవ కృప చర్చ్ అల్లిపురం నందు ఖమ్మం పట్టణ పాస్టర్ల కు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బాలల సంక్షేమ కమిటీ సభ్యులు శ్రీ లింగయ్య మాట్లాడుతూ బాలల సంక్షేమ కమిటీ ద్వారా బాల బాలికలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి రక్షణ సంరక్షణకు కృషి చేస్తున్నామని తెలిపారు అదేవిధంగా తల్లిదండ్రులు లేని పిల్లలకు అనాధలకు వదిలి వేయబడిన వారికి భిక్షాటన చేసే వారికి నిరాశ్రయులకు ఆశయం కల్పించడం వారికి విద్యాబుద్ధులు నేర్పించడం జీవితం మీద ఆశ కల్పించడం వంటివి చేస్తున్నట్లు తెలిపారు అటువంటి పిల్లలను ఎక్కడైనా చూసిన వెంటనే తమ కార్యాలయానికి తెలియజేసి వారిని రక్షించడానికి కృషి చేయాలని తెలిపారు సత్ప్రవర్తనతో సామాజిక బాధ్యతతో జీవించడానికి మత పెద్దలు చేసే ప్రయత్నాన్ని కొనియాడారు.మరో అతిథి సైబర్ క్రైమ్ ఎస్ ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలు తగు జాగ్రత్త వ్యవహరించాలని హెచ్చరించారు లాటరీ తగిలిందని సినిమా ఛాన్స్ వచ్చిందని సామాజిక మాధ్యమాలలో తమ వీడియోలు చూసి లైక్ కొట్టడం షేర్ చేయడం స్క్రీన్ షాట్లను షేర్ చేయడం ద్వారా డబ్బు సంపాదించవచ్చు అని మహిళలను బాలలను ప్రలోభ పెడుతున్నారని అటువంటి మోసాల పట్ల తగు జాగ్రత్తగా లేకపోతే ఎన్నో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని తెలిపారు వాట్సాప్ లో ఏదైనా లింకు రావడం గానీ కరెంట్ బిల్లు పెండింగ్ ఉందని రావడం గానీ మెసేజ్ వస్తే వెంటనే స్పందించ వద్దు అని గుర్తు తెలియని యాప్ లను ఇన్స్టాల్ చేయవద్దని హెచ్చరించారు ఖాతాలోంచి డబ్బు పోయినట్లయితే గంటలోపు పోలీసులకు సమాచారం ఇస్తే రికవరీ చేయడం సాధ్యం అవుతుందని తెలిపారు ఆన్లైన్ మోసాలకు సంబంధించి ఏ సమస్య ఉన్న 1930 నెంబర్ కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు.మరో అతిథి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ బాధ్యులు నరసింహారావు మాట్లాడుతూ 2019 20 సంవత్సరం తర్వాత నుంచి మానవ అక్రమ రవాణా బాలల అక్రమ రవాణా నిరంతరం విస్తరిస్తుందని ఇది ప్రపంచంలో మూడో అతిపెద్ద వ్యాపారంగా అభివృద్ధి చెందుతుందని ఆందోళన వ్యక్తం చేశారు కావున అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని అనుమానం వస్తే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్కు లేదా డయల్ 100 కు లేదా వన్ వన్ టూ కు సమాచారం అందించి రక్షణ పొందవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కె సుజాత ఏ హెచ్ టి యు నరసింహారావు యూత్ అంబాసిడర్ స్ ఐశ్వర్య మౌనిక ఉమామహేశ్వరి ఖమ్మం పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు సామ్యేల్ గౌరవాధ్యక్షులు వేముల సత్యం వివిధ చర్చ్ ల పాస్టర్లు విశ్వాసులు పాల్గొన్నారు.

# నా స్థలం నాకు ఇప్పించండి

## –అదనపు కలెక్టర్‌కు నాగమణి వినతి



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఇందిరమ్మ పథకం కింద 2009లో తనకు కేటాయించిన 75 గజాల స్థలం ( ప్లాట్ నెంబర్ ఎ బి 253 ) ను కొందరు కబ్జా చేశారని , తనకు తన స్థలం ఇప్పించాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ కు బాధితురాలు తాడోజు నాగమణి వినతి పత్రాన్ని అందజేశారు. ఖమ్మం నగరం కు అతి సమీపం లోని కోయ చెలుక రెవిన్యూ గ్రామ సర్వే నెంబర్ 192 పరిధిలో వచ్చే పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీ లో ఇందిరమ్మ పథకం కింద 75 చదరపు గజాల స్థలాన్ని మంజూరు చేశారని వినతి పత్రంలో నాగమణి వివరించారు. ఆర్థిక కారణాల దృష్ట్యా ఆ స్థలంలో బేస్మెంట్ వరకు నిర్మాణం చేసుకోగా తమకు తెలియకుండా అక్కడ ఇల్లు కూడా నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు. పువ్వాడ ఉదయ్ నగర్ సర్పంచ్ సోదరుడు కాంపాటి రాంబాబు తన రాజకీయ పలుకుబడితో పంచాయతీ కార్యదర్శిని కూడా ప్రలోభ పెట్టి , తన కూతురు ప్రియాంక పేరును పంచాయతీ రికార్డులలో ఎక్కించడమే కాకుండా కరెంట్ మీటర్ సైతం ఆమె పేరు మీద తీసుకున్నారని ఆరోపించారు. ఇప్పటికి కూడా తాసిల్దార్ కార్యాలయంలో ఈ ప్లాట్ నెంబర్ ఎ - 253 , తాడోజు నాగమణి అనగా తన పేరు మీదే ఉందని స్పష్టం చేశారు. ఈ విషయమే అనేక దఫాలుగా అనేక మంది అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం కనిపించలేదని వినతిపత్రంలో నాగమణి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కబ్జా కు గురైన తన స్థలాన్ని తనకు తిరిగి ఇప్పించాలని , తనకు తగిన న్యాయం చేయాలని జెసి మధుసూదన్ నాయక్ విన్నవించారు. బాధితురాలు తాడోజు నాగమణి వెంట ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె వి. కృష్ణారావు , కో - చైర్మన్ బాణోతు బద్రు నాయక్ , వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , రవీందర్ నాయక్ , జయ, లలిత బాయి తదితరులున్నారు.

# జే.వి.ఆర్‌లో ఐ.ఎన్.టి.యూ.సి సభ్యత్వ డ్రైవ్

## – ప్రతి కార్మికుడికి ప్రాధాన్యం, –బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**
పట్టణంలోని జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ లో ఐ.ఎన్.టి.యూ.సి ఫిట్ సెక్రెటరీ రామారావు ఆధ్వర్యంలో సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ , యూనియన్ ఉపాధ్యక్షుడు రాజాక్ ఆదేశాల మేరకు బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ ఐ.ఎన్.టి.యూ.సి సభ్యత్వ డ్రైవ్ ప్రోగ్రాంను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ సింగరేణిలోని ప్రతి కార్మికునికి ప్రాధాన్యతనిస్తూ, ఉద్యోగుల సమస్య పరిష్కారానికి ఐ.ఎన్.టి.యు.సి కృషి చేస్తుందన్నారు. దేశంలో కార్మిక వర్గం కోసం అనేక పోరాటాలు చేసి ఎన్నో హక్కులను సాధించి పెట్టిన ఘన చరిత్ర కలిగిన ఏకైక కార్మిక సంఘం ఐ.ఎన్.టి.యూ.సి మాత్రమేనని.అంతేకాకుండా దేశంలో అత్యధిక సభ్యత్వం కలిగిన అతి పెద్ద కార్మిక సంఘం ఐ.ఎన్.టి.యూ.సి మాత్రమేనన్నారు. సింగరేణిలో కార్మికుల హక్కుల సాధనలో కార్మికుల సంక్షేమం కోసం జనక్ ప్రసాద్ నాయకత్వంలో పోరాటాలు కొనసాగిస్తూనే యాజమాన్యం, ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తూ అనేక హక్కులు సాధించి పెట్టినటువంటి చరిత్ర కలిగిన కార్మిక సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా సభ్యత్వ నమోదు జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క కార్మికుడు స్వచ్ఛందంగా ఐ.ఎన్.టి.యూ.సి సభ్యత్వం స్వీకరించటమే కాకుండా, మిగిలిన కార్మికులకు కూడా సభ్యత్వం చేపించాలని నాయకులు , కార్యకర్తలు , కార్మికులను కోరారు.ఐ.ఎన్.టి.యూ.సి సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న సభ్యత్వం డ్రైవ్ ప్రోగ్రాంలో కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి అగ్రస్థానంలో నిలబెట్టి చరిత్ర సృష్టించాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యూ.సి నాయకులు కాసర్ల సమ్మయ్య , ఐవి రెడ్డి , రఫీ , కుమార్ , నరేందర్ , సక్రు, లక్ష్మణ్ , రాజు , నాగరాజు , సంజీవరావు, శివరామకృష్ణ, రవి నాయకులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడిలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఏ సి డి పి ఓ

## –3 సం"లు నిండిన చిన్నారులను అంగనవాడిలో చేర్పించాలి, –అడిషనల్ సిడిపిఓ కనకదుర్గ





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల పరిధి లోని చెరువుమాదారం గ్రామంలో అంగన్వాడీ టీచర్స్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమంలో ఏ సి డి పి ఓ,సూపర్వైజర్ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ సి డి పి ఓ కనకదుర్గ,సూపర్వైజర్ పార్వతి హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన చిన్నారు లను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని తల్లిదండ్రులకు తెలిపారు. 15 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించినట్లు తెలిపారు.ఫ్రీ స్కూల్ పిల్లలకు స్కూల్ మెటీరియల్ చూపించారు.విద్యతోపాటు పౌష్టికాహారం ఆటపాటలు అంగన్వాడిలో నేర్పిస్తారని తెలిపారు.మూడు సంవత్సరాల నేను పిల్లలను అంగన్వాడీలు చేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీడీకి ఓ కనకదుర్గ,ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి,స్కూల్ టీచర్స్, అంగన్వాడీ టీచర్లు హెడ్మాస్టర్,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘురాం రెడ్డి ని కలిసిన వరంగల్ మాజీ మేయర్



**ఖమ్మం: సూర్య (మేజర్ న్యూస్):**
కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, వరంగల్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డిని శుక్రవారం వరంగల్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. తన భర్త ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు తో కలిసి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేశారు. భారీ మెజారిటీతో ఎంపీగా గెలుపొందిన సందర్భాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజల బాగు కోరే వ్యక్తిగా.. అత్యున్నత చట్టసభలో గళం వినిపిస్తారని ఆకాంక్షిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

**వేం పురుషోత్తం రెడ్డికి ఎంపీ నివాళి**

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సోదరుడు వేం పురుషోత్తం రెడ్డి ప్రథమ వర్ధంతిని వరంగల్ లో నిర్వహించగా ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంపీ వెంట రాష్ట్ర విద్యా, మౌలిక వసతుల సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర రావు తదితరులు ఉన్నారు.

# మట్టి నమూనా పరీక్షలు..

## –రైతులు ,డేటా అధికార్లకు భూసార పరీక్ష కొరకు మట్టిని సేకరించడం పై అవగాహన ...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.....**
సాగు బాగు ప్రాజెక్ట్ లో భాగంగా, కుసుమంచి రైతు వేదికలో కూసు మంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర రైతులకి సాగు బాగు ప్రాజెక్ట్ లో ఉన్న డేటా అధికార్లకు శుక్రవారం భూసార పరీక్ష కొరకు మట్టి నమూనా సేకరణ అనే అంశంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ అవగాహనలో భాగంగా, ఏడిఏ విజయ్ చంద్ర వివరంగా మట్టిని ఎప్పుడు సేకరించాలి ,ఎక్కడ సేకరించాలి ,ఎక్కడ సేకరించకూడదు అనే విషయాలను వారికి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారిణి వాణి , ఏఈవోలు ప్రియాంక ,నిఖిల , డిజిటల్ గ్రీన్ ప్రతినిధి యశోద తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగపరచుకోవాలి!

## –కామేపల్లి సీడీపీఓ ఎన్ దయామని



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని ,వారికి ప్రీస్కూల్ విద్యతో పాటు సమతుల్యమైన పౌష్టికమైన ఆహారము అందించబడుతుందని గర్భిణీ, బాలింతలకు ,గుడ్లు ,పాలు పోషకాహారము ,ఆరోగ్య సలహాలు అందిస్తామని అన్నారు ,పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య అందించబడుతుందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి పిల్లలకు ప్రీ స్కూల్ యూనిఫామ్ అందించబడుతుందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 15 జూన్ 2024

# ప్రభత్వ పారశాలల్లో మరమ్మత్తు పనులను క్షుణ్ణంగా పరిశీలించిన

## -స్థానిక ఎంపీటీసీ సభ్యులు కొండూరు కిరణ్



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 14 : పట్టణంలో శాంతి నగర్‌లో గల ప్రభుత్వ పాఠశాలలోని స్థానిక ఎంపీటీసీ సభ్యులు కొండూరు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థిని - విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసి, అక్షరాభ్యాసాలు నిర్వహించడం జరిగింది.అనంతరం పాఠశాల లో ప్రభుత్వం చేయిస్తున్న మరమ్మత్తులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రభత్వ పాఠశాలల్లో టాయిలెట్లు, త్రాగునీరు సౌకర్యం,ఫ్యాన్లు, విద్యుత్ దీపాలు అన్నీ కూడా సక్రమంగా ఏర్పాట్లు చేస్తున్నారని షంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆనంతలక్ష్మి,మాజీ మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు ,ఉపాధ్యాయురాలు రత్న మాధురి, పాటశాల చైర్మన్ దీవెన,అంగన్వాడీ కార్యర్త జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏదునూరి చంద్రయ్య కు నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



వైరా.సూర్యమేజర్ న్యూస్:: వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు తండ్రి చంద్రయ్య "శుక్రవాం౼ము" తెల్లవారు జామున గుండేపోటు తో మరణించారు విషయం తెలిసి సీతారాములుని పరామర్శించి వారి తండ్రి భౌతికకాయానికి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వారితో పాటు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పాలేటి నరసింహరావు, దాసరి దానియేలు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, పొదిల హరినాథ్, బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, శీలం వెంకట రామిరెడ్డి, శీలం చంద్రశేఖర్ రెడ్డి, పణీతి శ్రీను, కన్నెగంటి నగేష్, మూడుముంతల గంగారాజు, పల్లపు కొండలు, బిడికే రత్నం, తడికమళ్ళ నాగేశ్వరరావు, కర్నాటి హనుమంతరావు, కన్నెగంటి హుస్సేన్, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతనిప్పు మాధవరావు, వంకు డొతుభీక్యా, ఏదునూరి శ్రీను, తోటకూర వీరబాబు, తేళ్ళురి వీరయ్య, బొడ్డు కృష్ణ, నర్రపనేని బుజ్జి, తదితరులు నివాళులు అర్పించారు.

# సింగరేణి మండలంలో విద్యుత్ సరఫరా నిలివేత...

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి జూన్ 14)మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్,చీమలపాడు సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈలు తెలిపారు.సబ్ స్టేషన్ల మరమ్మత్తులు చేస్తున్నందున కారేపల్లి సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుండి 11 గంటలకు వరకు చీమలపాడు సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ ను నిలిపివేస్తున్నట్లు వారు తెలిపారు.

# అనారోగ్యంతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోత్తా జనార్దన్ రావు మృతి

## -మృతి దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన

## -రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

స్వాతంత్ర్య సమరయోధులు,మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడుగా, ఆర్యవైశ్య సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడిగా అనేక పర్యాయాలు పదవులు చేపట్టిన కోత్తా జనార్దన్ రావు మృతి చెందటం జరిగింది.విషయం తెలుసుకున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, వాసవి క్లబ్ జాతీయ ప్రతినిధి రేగూరి హనుమంతరావు,కొత్త రమేష్,కొత్త సత్యనారాయణ, ఎంపీటీసీలు రేగూరి వాసవి,దోసపాటి కల్పన,మంకెన వాసు, వివిధ పార్టీల నాయకులు కడియాల నరేష్,గుగులోత్ మోహన్,మామిడి వెంకన్న, రాయపూడి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ ఆమోదిత ఉత్తమ రక్తదాత అవార్డు అందుకున్న ఆర్మీ రవి

## -52 సార్లు రక్తదానం చేసినందుకు అవార్డుకు ఎంపిక

## - రాజ్ భవన్ సంస్కృతి ఆడిటోరియంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డు అందజేత

## - భవిష్యత్తులో ఎక్కువ మందికి రక్తదానం చేయడమే నా లక్ష్యం: ఆర్మీ రవి



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ నగరంలోని రాజ్ భవన్ సంస్కృతి ఆడిటోరియంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అందజేసిన రాష్ట్ర గవర్నర్ ఆమోదిత ఉత్తమ రక్తదాత అవార్డుకు ఆర్మీ రవి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రావు చేతుల మీదుగా అందుకున్నారు. 52 సార్లు రక్తదానం చేసిన ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సుద్దవాగుతండాకు చెందిన ఆర్మీ రవి(బానోతు రవి)ని రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఉత్తమ రక్తదాతగా ఎంపిక చేశారు. ఈ ఎంపికలో భాగంగా శుక్రవారం రాజ్ భవన్ సంస్కృతి ఆడిటోరియంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డుతో పాటు షీల్డ్ ను అందజేశారు. జూన్ 14న ఆర్మీ రవి పుట్టిన రోజు కావడంతో ఆడిటోరియంలో కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆర్మీ రవి మాట్లాడుతూ 52 సార్లు రక్తదానం చేయడం సంతోషంగా ఉందని, ఎంతో మంది అత్యవసర చికిత్స పొందుతున్న వారికి రక్తదానం చేసి వారికి నా వంతుగా సహాయపడ్డానానే సంతృప్తి ఉందన్నారు. ఆర్మీ యూత్ ఆర్గనైజేషన్ పేరుతో ఎన్నో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి తలసేమియా బాధితులకు రక్తదానం చేపిచ్చామని, భవిష్యత్తులో బ్లెడ్ క్యాంపులు ఏర్పాటు చేసి ఎంతో మందికి రక్తదానం చేయ్యాలనిది నా కోరిక అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్, మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్ వి కర్ణన్, గవర్నర్ కార్యలయ ముఖ్య కార్యదర్శి అజయ్ మిశ్రా, రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం జిల్లా చైర్మన్ చంద్రమోహన్, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి బ్లెడ్ బ్యాంకు ఇంచార్జ్ డాక్టర్ బాలు, బిఆర్ఎస్ పార్టీ తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు భాషబోయిన వీరన్న, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బొడ మంచ నాయక్ పాల్గొన్నారు.




# చంద్రయ్యకునివాళులర్పించిన బీ.ఆర్.ఎస్ నాయకులు



వైరా.సూర్యరూరల్ న్యూస్::

వైరా మున్సిపాలిటీ పరిధి మూడో వార్డులో ఆకస్మికంగా మృతి చెందిన ఏదునూరి చంద్రయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కట్టా కృష్ణార్జునరావు, బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి,ముళ్లపాటి సీతారాములు, కాపా మురళీకృష్ణ , లగడపాటి ప్రభాకర్ రావు,అప్పం సురేష్ , ఆదూరి ప్రేమ్ కుమార్,మోటపోతుల సురేష్ , యం డాతి గోపాలరావు , కారుకొండ బోసు, దొంతేబోయిన గోపి,తోటకూర విరబాబు.వాసు. నివాళులర్పించారు.

# సీజన్ల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి ...

## -ఎంపీపీ నాలో శకుంతల ,డాక్టర్ సురేష్



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి జూన్ 14)వర్షాకాలంలో సీజన్ వ్యాధులు ప్రభలకుండా అప్రమత్తంగా ఉండాలని దీనికి అన్ని శాఖల అధికారులు,సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ మాలోత్ శకుంతల కోరారు.శుక్రవారం కారేపల్లి ఎంపీడీవో కార్యాలయ సమావేశమందిరంలో మండల టాస్క్‌ఫోర్స్ సమావేశంఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగునీరు కలుషితం కాకుండా, మురుగు నీరు నిల్వ లేకుండా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. జాతీయ డీవార్మింగ్ డే విజయవంతం చేయటానికి ప్రణాళిక తయారు చేయాలని వైద్యసిబ్బంది ఆదేశించారు. దోమలు ప్రభలకుండా,సీజనల్ వ్యాధుల ప్టల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో జీ.సురేందర్, వైద్యాధికారి డాక్టర్ బీ.సురేష్, సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.